# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ గురువారం, 18 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 51 పేజీలు 08 వెల : 6/-


# దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

- నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్
- భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం
- తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

- పాక్ అణు బెదిరింపులకు లొంగేది లేదు
- ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ



**భోపాల్,సెప్టెంబర్17:** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.



## తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా..

# పోరాటాల గడ్డ

- అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్-17(ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) :** తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీ య సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలం గాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లా డుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రో హమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్ష లాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకం గా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనం దరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీ ఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరా టమైనా, ఇవాళ్టికి కూడా ఈ నియంతృత్వ కాం గ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

- దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం
- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
- బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
- విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నాం
- సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు
- పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహణ..ఫలితాల వెల్లడి
- సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం
- కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు.



## పేదరిక నిర్మూలనకు చదువొక్కటే మార్గం

- విజన్ డాక్యుమెంట్-2047లో విద్యకు ప్రత్యేక అధ్యాయం
- 1 నుంచి 12వ తరగతి వరకు సమూల ప్రక్షాళనే ప్రభుత్వ ధ్యేయం
- సిలబస్, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరం : సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

క్షేత్రస్థాయి పరిస్థితులు, అధ్యయనం, భవిష్యత్ అవసరాలకు తగినట్లు రూపొందించే తెలంగాణ విద్యావిధానం దేశానికి దిక్సూచిలా మారాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గమని అన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047లో విద్యారంగానికి ప్రత్యేక అధ్యాయం ఉంటుందని చెప్పారు. విద్యారంగాన్ని సమూల ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఒకటి నుంచి 12వ తరగతి వరకు సమూల మార్పులు రావాల్సిన అవసరముందని చెప్పారు. అందుకోసం సలహాలు, సూచనలు ఇవ్వాలని విద్యావేత్తలను కోరారు. తెలంగాణ విద్యావిధానం రూపకల్పనపై బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కమిటీ చైర్మెన్, ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె రామకృష్ణారావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ఎమ్మెల్సీలు ఎం కోదండరామ్, పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, మల్క కొమరయ్య, విద్యావేత్తలు, వీసీలు, సీఎం ముఖ్యకార్యదర్శి వి శేషాద్రితోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత విద్యావిధానంలో భాష ఉన్న వారి దగ్గర జ్ఞానం లేదనీ, జ్ఞానం ఉన్న చోట భాష లేదనీ, రెండూ ఉన్న చోట నైపుణ్యాలు లేవని చెప్పారు. ఈ మూడింటి కలబోతగా విద్య ఉండాలని అన్నారు. గతంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు భూముల పంపకం నిధుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టేవని గుర్తు చేశారు. ఇప్పుడు పంపకానికి భూములు, తగినన్ని నిధులు లేవన్నారు. ఇప్పుడు పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరో ఆయుధం లేదని ఆయన స్పష్టం చేశారు. విద్యారంగం ప్రాధాన్యతను గుర్తించినందునే భారత తొలి ప్రధాని నెహ్రూ దేశంలో విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు వంటి ఉన్నత విద్యా సంస్థలను స్థాపించారని గుర్తు చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
18-09-2025
2

## ప్రధాని జన్మదినం సందర్భంగా పళ్ళ పంపిణీ కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి 75వ జన్మదిన సందర్భంగా భిక్కనూర్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూపర్ రమేష్ మరియు హాస్పిటల్ సిబ్బందితో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి ఆసుపత్రిలోని పేషెంట్లకు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసి అనంతరం గత 11 సంవత్సరాలుగా దేశానికి ప్రధానిగా పనిచేస్తున్న అలాగే అంతకు ముందు గుజరాత్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా ఎనలేని సేవలు చేస్తూ భారత దేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడుతున్న మోదీ గారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఈ దేశానికి సేవ చేయాలని ఆయనతో పాటు ప్రతి బీజేపీ కార్యకర్త దేశ సేవలో పునరంకితం కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అతెల్లిహౌతిరుమలేష్ ,పొన్నాల రంజిత్, ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి గారి రమేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పిట్ల రాజయ్య ,శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రెడ్డి, మండల కోశాధికారి మహేందర్ రెడ్డి , ఏక్ నాథ్, బల్ల బాల్ లింగం, గ్రామాల అధ్యక్షులు నర్సారెడ్డి, విలాస్ రెడ్డి, కుమ్మరి నరేందర్ ,బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భారతీయ జనతా పార్టీ బిక్కనూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్, మాట్లాడుతూ1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండియాలో ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉ ంటుందని ప్రకటించాడు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు.. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గ్రామాలపై పడి ప్రజలను దోచుకొని, హత్యాకాండను కొనసాగించారు. ఉస్మాన్ అలీఖాన్. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కణితిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారు.. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న తెలంగాణ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అతెల్లిహౌ తిరుమలేష్ ,పొన్నాల రంజిత్, ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి గారి రమేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పిట్ల రాజయ్య శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మండల కోశాధికారి మహేందర్ రెడ్డి , ఏక్ నాథ్, బల్ల బాల్ లింగం, గ్రామాల అధ్యక్షులు నర్సారెడ్డి విలాస్ రెడ్డి ,కుమ్మరి నరేందర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక గౌరవప్రదమైన రోజు అని, నిజాం పాలన నుండి తెలంగాణ విముక్తి విముక్తి పొందిందని తెలిపారు. ఈ విమోచనతో తెలంగాణ ప్రజలకు స్వరాజ్యం, ప్రజాస్వామ్యం, స్వీయ పాలన సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఇది మనకు ఒక గుర్తు అని, ప్రజలే పాలకులు అన్న సూత్రాన్ని గుర్తుచేసే రోజు అని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజల కోసం, ప్రజలతో పాటు పనిచేయాలన్న దృక్పథంతో జాతీయ పతాకావిష్కరణను సైతం జరుపుకుంటున్నామని తెలిపారు. ఇది మన దేశ స్వాతంత్రానికి ఏకత్వానికి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీక తెలిపారు. ప్రతి ఒక్కరిని ప్రజాపాలనలో చురుకుగా భాగస్వామ్యం కావాలని ఆహ్వానిస్తున్నామని, పట్టణ అభివృద్ధి, శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మంచినీటి సరఫరా, సురక్షిత వాతావరణం, బలమైన పౌర సదుపాయాలు, పక్కా రోడ్లు వంటి మొదలగు రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సహకారంతో వీటిని విజయవంతంగా అమలు చేస్తున్నమని తెలిపారు. అందరం కలిసి పనిచేస్తే మాత్రమే పట్టణాన్ని ఒక ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దగలుగుతామన్నారు. అనంతరం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు నిర్వహించూ స్వచ్ఛభారత్, స్వచ్ఛహీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, తదనంతరం స్వచ్ఛహి సేవ ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో కార్యక్రమంలో మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ పి కృష్ణ ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు ఈ వసంత్, ఎన్ రాజకుమార్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, సిస్టమ్ అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, ఈ కుమార్, మెప్మా విభాగం ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ రఘురాం, 24 వార్డుల రిసోర్స్ పర్సన్స్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవం.. జాతీయ జెండా ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త -కామారెడ్డి/బిక్కనూర్

కామారెడ్డి పట్టణ కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాను సారం కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ గారు మరియు బి ఆర్ ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్, ఆదేశానుసారం ఈరోజు ఉదయం 10 గంటలకు కామారెడ్డి నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి జాతీయ జెండా ఆవిష్కరణ ను బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని జాతీయ జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేపీ కామారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జాతీయ జండా ఆవిష్కరించడం జరిగింది. బీజేపీ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది. బిజెపి పెద్ద ఎత్తున తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారీ సంఖ్యల లో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తి నారీ స్వస్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మహిళా ఆరోగ్యానికి భరోసా కేంద్రంస్వస్థనారి స్వస్తి అభియాన్ పరివార్ కార్యక్రమం.ఈ కార్యక్రమము కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 17 .9 .2025 నుండి వచ్చేనెల అనగా 2.10. 2025 వరకు 15 రోజులపాటు హెల్త్ అండ్ ఉమెన్స్ చైల్డ్ వెల్ఫేర్ శాఖల సంయుక్త కార్యక్రమం జరపబడును. మహిళా ఆరోగ్యానికి కేంద్రం భరోసా దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణకై స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రతి ఆరోగ్య మందిరం నుండి స్త్రీలకు వచ్చే అనారోగ్య సమస్యలకు చెక్కు పెట్టేందుకు వివిధ రకాల స్పెషలిస్టచే మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్క్రీనింగ్ చేయబడి కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని శ్రీకారం చుట్టిం ది. ఈ కార్యక్రమం పేరే స్వస్తి నారీ స్వస్తి పరివార్ అభియాన్ కార్యక్రమం. ఈ స్క్రీనింగ్ లో స్త్రీలకు వచ్చే గైనిక్ మరియు బ్రెస్ట్ క్యాన్సర్ ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ సికిల్ సెల్ ఎనీమియా మరియు ఎనీమియా టెస్టులు ,డెంటల్, ఆర్థో ,జనరల్ ,ఫిజీషియన్, పెడియాట్రిక్ ,సైకాలజీ, డెర్మటాలజీ రకాల జబ్బులు అనగా స్క్రీనింగ్ చేసి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేయనున్నది .ఈ క్రింది విధంగా చింతకాని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్పెషలిస్ట్ డాక్టర్లు వచ్చి స్క్రీనింగ్ చేసి ఏదైనా సమస్య ఉంటే పెద్ద ఆసుపత్రికి రిఫర్ చేయబడుదురు.గైనిక్ డాక్టర్ రాధిక 18 .9. 2025 నాడు,డెంటల్ డాక్టర్ అశోక్ 19. 9.25,డాక్టర్ వినయ్ కుమార్ ఆర్థోపెడిక్ 20.9. 2025 న,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ బావు సింగ్ 22 9 2025 ,డాక్టర్ రాంబాబు పీడియాట్రిక్ 24. 9 .2025,డాక్టర్ ఆయేషా బేగం ఆప్తమాలజీ 25 .9 .2025, డాక్టర్ అమర్ సింగ్ డెర్మటాలజీ 27 9 2025,డాక్టర్ సోయల్ ఖాన్ సైకియాట్రిస్ట్ 30.9.2025 రోజు.పైన పేర్కొనబడిన తేదీలలో మన చింతకాని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్టులు వచ్చి స్క్రీనిగ్ చేసి ఉచిత పరీక్షలు చేసి మందులు ఇవ్వబడును.ఈ పై కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయవలసిందిగా మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ తెలియజేసినారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి

### ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజాపాలన దినోత్సవం వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. సిద్ధార్థ కళాక్షేత్ర, నవీపేట, కంజర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల బాలికలు, బోర్గాం (పి) ఉన్నత పాఠశాల, డిచ్పల్లి మానవతా సదన్ చిన్నారులు చూడ చక్కని నృత్యాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు చూరగొన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ఆర్. భూపతి రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాలు పెంచాలని ఛలో ఎస్ పి డి ఆఫీస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాల పెంపు, ఖాళీ పోస్టుల భర్తీ, పని భారం తగ్గింపుకై ఈనెల 22న ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) ఆధ్వర్యంలో జరిగే "ఛలో ఎస్పీడీ ఆఫీస్ " కార్యక్రమం పోస్టర్లను నిజామాబాద్ సౌత్, నార్త్ కేజీబీవీల వద్ద ఆవిష్కరించారు.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదన్నారు. పని భారం విపరీ తంగా పెరిగిందన్నారు. రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు లేవన్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే, సిబ్బంది సంఖ్య తగ్గుతుంధని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన, కొత్తగా మంజూరైన కేజీబీవీలకు తగిన సిబ్బందిని నియమించ లేదన్నారు. డ్యూటీ చార్ట్, వీక్లీ ఆఫ్ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఒకవైపు ధరలు పెరుగు తుంటే, వేతనాలు పెరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పని భారం విపరీతంగా పెరిగి కేజీబీవీ వర్కర్లు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలు రూ.26వేలకు పెంచాలని, పని భారం తగ్గించాలని ఖాళీ పోస్టులను, భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాన్ టీచింగ్, వర్కర్లకు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ ని అమలు చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాడ్యుటీని చెల్లించా లన్నారు. అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఇప్పటికీ నిలబెట్టుకోలేదన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరం కోసం ఈనెల 22న హైదరాబాదులోని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ (ఎస్పీడీ) ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని కేజీబీవీల నాన్ టీచింగ్ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణలో జూనియర్ జిల్లా అధ్యక్షురాలు హేమలత కేజీబీవీ సిబ్బంది అఖిల, సరోజినీ, నగ్మా, రాధిక, బాలమణి, మహేశ్వరీ పాల్గొన్నారు.

## గ్రామ పాలన కార్యాలయాలు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూర్, మండలంలోని బస్వాపూర్, భిక్కనూర్, గ్రామంలో తహసిల్దార్ సునీత గ్రామ పాలన కార్యాలయాలు ప్రారంభించారు. మూడు రోజుల క్రితమే గ్రామ పాలన అధికారులను నియమించడం జరిగింది. అందులో భాగంగా వారి యొక్క కార్యాలయాలను తాసిల్దార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, పాలనాఅధికారులు బస్వాపూర్, కుపోచయ్య, భిక్కనూర్,కు కాశీరామ్, రమేష్, మండల సర్వేయర్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ పరమాత్మ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
18-09-2025


# బిజెపి బిక్కనూర్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భారతీయ జనతా పార్టీ బిక్కనూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్, మాట్లాడుతూ1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకూ బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండి యాలో ఇటు పాకిస్తాన్లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. కానీ సంస్థానంలోని ప్రజలు తాము భారత దేశంలో కలవాలని కోరుకున్నారు. నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు.. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గ్రామాలపై పడి ప్రజలను దోచుకొని, హత్యాకాండను కొనసాగించారు. ఉస్మాన్ అలీఖాన్. భారత దేశ నడిబొడ్డున క్యాన్సర్ కణితిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నారు.. ఈ పరిణామాల నేపథ్యంలో 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్ట డించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న తెలంగాణ సంస్థానం భారత దేశంలో విలీనం అయిందన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అతేల్లిహోతిరుమలేష్ ,పొన్నాల రంజిత్, ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి గారి రమేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పిట్ల రాజయ్య శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మండల కోశాధికారి మహేందర్ రెడ్డి , ఏక్ నాథ్, బల్ల బాల్ లింగం, గ్రామాల అధ్యక్షులు నర్సారెడ్డి విలాస్ రెడ్డి ,కుమ్మరి నరేందర్, బిజెపి నాయకులు కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విధులలో చేరిన జి.పి.ఓ లు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండలంలో వివిధ గ్రామాలకు కేటాయిం చిన జి పి ఓ లు ఆయా గ్రామాల్లో విధుల్లో చేరినారు. మండలంలో అతిపెద్ద గ్రామమైన నాగులంచకు ఇద్దరు జిపిఓ లను కేటా యించారు. వీరిలో ఒకరు నాగులవంచ1, ఇంకొకరు నాగులవంచ 2 కు కేటాయించినారు. నాగులవంచ 1 కు షేక్ ఉద్దండు సాహెబ్ ,నాగులవంచ 2 కు షేక్ లాల్ జాన్ పాషాను కేటా యించారు. వీరు రెవెన్యూ విధులలో చేరినారు. గ్రామానికి అవసరమైన రెవెన్యూ సేవలను ప్రజలకు అందించ డంలో తాము ఛాయాశక్తుల కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపా రు .విధుల్లో చేరిన జిపిఓలు తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రఘు, గిరధావర్లు ఏకవీర, జగదీష్ లను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## అంతర్ జాతీయ చట్టాల పై అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రపంచ వ్యాప్తంగా ఎన్ ఆర్ ఐ లు ఎదుర్కొంటున్న సమస్యలపై బోధన్ పట్టణంలో పత్రిక సమావేశం నిర్వహిస్తున్నారు.ఈ మేరకు బుధవారం బోధన్ పట్టణం లో ఎన్ ఆర్ ఐ వింగ్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ నెల 20వ తేది ఉదయం 11గంటలకు పట్టణంలోని రైస్ మిల్ అసోసియేషన్ భవనంలో నిర్వహించే ఈ సమావేశంలో అంతర్జాతీయ న్యాయవాది శ్రీనివాస్ చట్టాలపై అవగాహన కల్పిస్తారు. ఎన్ ఆర్ ఐ వింగ్ ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమంలో విదేశాలలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు ఎదుర్కొంటున్న సమస్యలు, గల్ఫ్ కార్మి కుల సమస్యలు న్యాయ సహాయం పై చర్చించి సలహాలు అందజేస్తారు.ఈ పత్రిక సమా వేశంలో ఉదయ్ కిరణ్,కొంద్ర వెంకటేశ్వర్ ,గుమ్ముల అశోక్ రెడ్డి,జగన్ పాల్గొన్నారు.

## "జిల్లా కలెక్టర్ గా చేసిన మార్పులు మర్చిపోలేని తీపి జ్ఞాపకాలు"

- శాస్త్రీయ, విజ్ఞాన పరంగా సకాలంలో జినోమ్ పరీక్షలతో అవయవాల నిర్మాణం, మేదస్సు స్థితి తెలుసుకోగలం
- గర్భస్థంలో లోపాలతో ఉంటే వాటిని సరిచేసి సాధారణ శిశువును జన్మించడానికి శాస్త్ర సాంకేతిక రంగాలు ఉన్నాయి
- స్నేహ సొసైటీ సందర్శనలో విశ్రాంత ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విధాత నిర్దేశమో... విధి రాతయో... కొంతమంది వైకల్యాన్ని సంతరించుకున్నారని కానీ నేడు శాస్త్రీయ పరంగా, విజ్ఞాన పరంగా సరైన సమయంలో జినోమ్ పరీక్షల ద్వారా అవయవాల నిర్మాణం, మేదస్సు స్థితి తెలుసుకోగలమని విశ్రాంత ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి అన్నారు. స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ నిర్వహిస్తున్న దివ్యాంగుల పాఠశాలను విశ్రాంత ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చక్రపాణి మాట్లాడుతూ.. 33 సంవత్సరాల క్రితం తను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా పని చేశానని, ఆ సమయంలో విద్య వ్యవస్థలో, వైద్య రంగంలో, నీటిపారుదల రంగంలో, హార్టికల్చర్ రంగంలో చాలా మార్పులు చేశానని, అవి నాకు ఇంకా తీపి జ్ఞాపకాలుగా మిగిలే ఉన్నాయన్నారు. విధాత నిర్దేశమో విధి రాతయో కొంతమంది వైకల్యాన్ని సంతరించుకున్నారని కానీ నేడు శాస్త్రీయ పరంగా, విజ్ఞాన పరంగా సరైన సమయంలో జినోమ్ పరీక్షల ద్వారా, అవయవాల నిర్మాణం, మేదస్సు స్థితి తెలుసుకోగలమని అన్నారు. గర్భస్థంలో ఉన్న శిశు ఏదైనా లోపాలతో ఉన్నట్లయితే లోపాలను సరిచేసి ఆరోగ్యకరమైన సాధారణ శిశు వును జన్మించడానికి నేడు శాస్త్ర సాంకేతిక రంగాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోవాలని సమాజాన్ని కోరారు. జినోమ్ ఏర్పాటు చేసిన పిసి గాంధీ తనకు మంచి మిత్రుడని, ఈ రంగంలో ఆయన సహాయ సహకారాలు మనం తీసుకొని ఆరోగ్యకరమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. వికలాంగుల సంక్షేమం కోసం ఏమైనా అడ్డంకులు ఉంటే వాటిని అధిగమించడానికి అధికారులతో మాట్లాడతానని, అవసరమైతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కూడా మాట్లాడి వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చిస్తానని ఆయన తెలిపారు. స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ఒక రైతుకు, ఒక సైనికుడికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎమ్ఆర్ ఫౌండేషన్ అశోక్ కుమార్, సామ్రాట్, స్నేహ సొసైటీ, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, బి సి టి యు రమణ స్వామి, మానసిక వికలాంగులు, అందులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన చక్రపాణి మానసిక వికలాంగులు చేస్తున్న ఒకేషనల్ ప్రొడక్ట్స్, ఒకేషనల్ ఉత్పత్తులు అయిన ఫినాయిల్, పూసలతో బ్యాగులు, వస్తువులను పరిశీలించారు. అనంతరం మానసిక వికలాంగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు సుధీర్ మహాజన్, సైనికుడు సురేష్, పోలిశెట్టి లను సన్మానించారు. జిల్లా సైనిక వెల్ఫేర్ అధ్యక్షుడు సుర హర ప్రసాద్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర జనసేన నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జనసేన పార్టీ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆఫీస్ వద్ద తెలంగాణ జనసేన ఇన్చార్జ్ నేమూరీ శంకర్ గౌడ్ , గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాధారం రాజలింగం , కూకట్ పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, వీర మహిళా నాయకురాలు కావ్య మండపాక, జాతీయ జెండా ను ఆవిష్కరించి మిఠాయిలు పంచుకొని జన శ్రేణుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలని జనసేన తరుపున ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గం ఇంచార్జ్ లు, గ్రేటర్ హైదరాబాద్ జనసేన నాయకులు , వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు..

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



దేశ ప్రధాని నరేంద్ర మోది జన్మదిన వేడుకలను బోధన్ లో ఘనంగా నిర్వహించారు. మండల%శీ% లోని పెగడపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.కల్దుర్కి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు సుమారు 25,000 రూపాయల క్రీడ దుస్తులను పంపినిచేశారు.తెలంగాణ విమోచన దినం సందర్భంగా బోధన్ మండలంలోని గ్రామలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సిర్ప సుదర్శన్ మాట్లాడుతూ..యుగానికి ఒక యుగ పురుషుడు పుడతారంటారు..అతనే నరేంద్ర మోదీ అంటూ చెప్పుకొచ్చారు. మోదీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి చెందుతుందన్నారు. ఆర్థిక వ్యవస్థ కుదేలైనా తిరిగి గాడిలో పెట్టిన ఘనత మోదీకే దక్కుతుందని అన్నారు. ప్రజల కోసం, దేశం కోసం ఆలోచన చేసే మోదీ నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్,బోధన్ మండల ప్రధాన కార్యదర్శులు, దొనకంటి లక్ష్మారెడ్డి,జంగం వెంకటేష్,మాజీ అధ్యక్షులు రాజురే మనోహర్, మాజీ ప్రధాన కార్యదర్శి జిలకర ప్రవీణ్,ఎంపీటీసీ రాజన్న,దొనకంటిసన్విత్ రెడ్డి,ఆకాష్ రెడ్డి, వేమారెడ్డి, సాయి బాబా, గంగాధర్, దిమ్మరి గోపి,హనుమాండ్లు,లింగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి,లచ్చప్ప,అశోక్,లింగం,అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జీల, కార్యకర్తలు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా 96 యూనిట్ల రక్త సేకరణ

- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు




టైమ్స్ ఆఫ్ వార్త -కామారెడ్డి /బిక్కనూర్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జీవనజ్యోతి సేవా సంఘం, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవిఎఫ్)ల సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి బ్లడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 96 యూనిట్ల రక్తాన్ని సేకరించామని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ ,లు తెలియజేశారు. డాక్టర్ ,బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప రాజకీయ చతురత కలిగిన మేధావి భారత ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని, 96 మంది రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని రక్తదానం చేసిన వారి ప్రాణాలను కాపాడాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఉద్దేశంతో రక్తదాతలకు హెల్మెట్ లను అందజేసారు.ఈ శిబిరంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. రక్తదాతలకు కామారెడ్డి రైల్వే ఎస్ఐ సాధు లింబాద్రి ప్రశంస పత్రాలను, హెల్మెట్ లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ఎస్సై సాధు లింబాద్రి లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె కళాశాల ప్రిన్సిపాల్ అమృత దత్తాద్రి, సాందీపని డిగ్రీ కళాశాల అధ్యాపకులు సురేష్, ప్రభాకర్ బద్దం నిశాంత్ రెడ్డి, జీవన్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

## జెఎన్టియూహెచ్లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు..

జాతీయ జెండాను ఆవిష్కరించిన వైస్-ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా, జెఎన్టియుహెచ్ వైస్-ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి జెఎన్టియుహెచ్ పరిపాలనా భవనంలో జాతీయ జెండాను ఎగురవేశారు. దీనికి జెఎన్టియుహెచ్ రెక్టర్, డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, జెఎన్టియుహెచ్ రిజిస్ట్రార్, డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, యుసిఇఎస్టిహెచ్, యుసిఎంహెచ్ ప్రిన్సిపాల్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.వైస్-ఛాన్సలర్ తన ప్రసంగంలో, పోలీసు చర్య ద్వారా అప్పటి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత యూనియన్లో విలీనం చేయడం దాని చారిత్రక ప్రాముఖ్యత గురించి మాట్లాడారు.అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వారి ధైర్యం, త్యాగాలను, మనకు గుర్తు చేస్తుందని ఆయన నొక్కి చెప్పారు. 'ప్రజా పాలన' అంటే విద్య, సమాన అవకాశాలు,గౌరవం ద్వారా పారదర్శకత, సమ్మిళితత్వం,సేవా ఆధారిత పరిపాలన అని ఆయన అన్నారు.ఒక ప్రముఖ సాంకేతిక విశ్వవిద్యాలయంగా జె ఎన్ టి యూ తన విద్యార్థులను పెంపొందించడానికి కట్టుబడి ఉందని, వారు మన దేశం యొక్క శ్రేయస్సుకు భవిష్యత్తులో దోహదపడతారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, భారతదేశం, వృద్ధికి సమిష్టిగా పనిచేయాలని విశ్వవిద్యాలయ సభ్యులను ఆయన అభ్యర్థించారు.జెండా ఆవిష్కరణ తర్వాత ఆయన విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, యూసీ ఎస్ టి హెచ్, యూసీఎం హెచ్, ప్రిన్సిపాళ్ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు...

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ప్రపంచ సృష్టికర్త విశ్వ కర్మ భగవాన్ జయంతి వేడుకలు బుధవారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 329/ 2021 ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమాన్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు రావుట్ల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ విసిగ్నాచారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవాన్ కి విశ్వబ్రాహ్మణ మండల పురోహితులు మోడేపల్లి రామకోట చారి వజ్రాల రాధ కృష్ణమాచారి ప్రత్యేక పూజలు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి దేవరకొండ రమాదేవి జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం 200 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహిస్తారని, సృష్టికి మూలమైన విశ్వకర్మ భగవానుని ఐదు వృత్తి ల వారు తమ కుల దైవంగా కొలుస్తారని, అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాటికొండ రవి చారి, జిల్లా నాయకులు పోడకండ్ల తుకారం చారి,జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు చారి, మండల గౌరవ అధ్యక్షుడు చిట్యాల రాజయ్య చారి, మండల నాయకులు రావుట్ల లక్ష్మీనారాయణ చారి, బంగారు అప్పలా చారి, చిట్టి నోజు సతీష్ చారి, చిట్టోజు కృష్ణమాచారి, తాటికొండ పుల్లయ్య చారి, తాటికొండ కోటేశ్వరరావు చారి, నంచర్ల నరసింహారావు చారి, మోడేపల్లి విశ్వబ్రాహ్మచారి, వీరబ్రాహ్మణ చారి, ఉల్లి లక్ష్మీ నారాయణ చారి,రామడుగు సైదాచారి వెగ్గల వెంకటేశ్వర చారి, సూరోజు పుల్లాచారి, మహిళా మండల అధ్యక్షురాలు చిట్టి నోజు కళ్యాణి, ప్రధాన కార్యదర్శి, పంతంగి రమాదేవి,మండల నాయకు రాలు చిట్టోజు దుర్గ, అన్ని గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007 తెలుగు దిన పత్రిక www.timesofvartha.com
జనరల్ న్యూస్ GENERAL NEWS
గురువారం, 18-09-2025


# సీపీ సునీల్ దత్ ఆధ్వర్యంలో పటిష్టమైన నిఘా

**టాస్క్ ఫోర్స్ దాడులతో అక్రమార్కుల గుండెల్లో దడ**

**'బోనకల్'లో దూకుడుగా టాస్క్ ఫోర్స్**

**సత్ఫలితాలు ఇస్తున్న దాడులు**

**మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు చెక్!**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ అధికారులు బోనకల్ మండలంలో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. గత కొన్ని రోజులుగా టాస్క్ ఫోర్స్ అధికారులు మండలంలో పెద్ద ఎత్తున అసాంఘిక కార్యక్రమాలపై దాడులు నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా దాడులు నిర్వహిస్తుండటంతో ఆసాంఘిక కార్యక్రమాలదారుల, అక్రమార్కుల, గంజాయి బ్యాచ్ గుండెల్లో దడ ప్రారంభమైంది. రెండు రోజుల క్రితం మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో ఓ వ్యబిచార గృహంపై బోనకల్ పోలీసుల సహకారంతో ఖమ్మం టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రధానంగా మండల కేంద్రంతో పాటు మరికొన్ని గ్రామాలలో యువత పెద్ద ఎత్తున గంజాయికి బానిసగా మారుతుంది. ఆంధ్ర ప్రాంతం నుంచి మండలానికి పెద్ద ఎత్తున గంజాయి సరఫరా జరుగుతుందనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా మండలానికి చెందిన కొంతమంది యువకులు కూడా ఆంధ్ర ప్రాంతానికి వెళ్లి గంజాయి తీసుకు వస్తున్నట్లు కూడా ప్రచారం సాగుతుంది. యువత అర్ధరాత్రి వరకు రోడ్లమీద సంచరిస్తున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. కొంతమంది రహస్య ప్రదేశాలకు వెళ్లి గంజాయి సేవిస్తున్నట్లు కూడా తెలుస్తుంది. యువత ఈ విధంగా గంజాయికి బానిసగా మారుతుండగా మరొకవైపు అసాంఘిక కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున సాగుతున్నట్లు ప్రసారం సాగుతుంది. ఈ ఆసాంఘిక కార్యక్రమాలకు కొన్ని గ్రామాలు కేంద్రంగా మారినట్లు తెలుస్తుంది. బోనకల్ మండల పరిధిలోని పలు గ్రామాలలోని వ్యభిచార గహాలకు ఆంధ్ర ప్రాంతం తో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి మహిళలు, యువతిలు పెద్ద సంఖ్యలో వస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. చిరునోముల వ్యభిచార గృహంలో టాస్క్ ఫోర్స్ కు దొరికిన మహిళ ఆంధ్రప్రదేశ్ లోనే విశాఖపట్నంకు చెందిన మహిళ కావటం విశేషం. విశాఖపట్నం ఎక్కడ చిరునోముల గ్రామం ఎక్కడ. వందల కిలోమీటర్ల నుంచి మహిళలు చిరునోముల వస్తున్నారంటే పరిస్థితి ఎంత దిగజారిపోయిందో అర్థమవతుంది. ఒక్కసారి పరిస్థితిని పరిశీలిస్తే పెద్ద ఎత్తున విశాఖపట్నం, విజయవాడ, కోదాడ, ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, సత్తుపల్లి, జగ్గయ్యపేట, నందిగామ తదితర ప్రాంతాల నుంచి మహిళలు బోనకల్ మండల ప్రాంతానికి వస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో ప్రధానంగా 20 నుంచి 30 సంవత్సరాల లోపు వయసు కలిగిన మహిళల ఎక్కువగా ఉంటున్నారని స్థానికులు అంటున్నారు. ప్రధానంగా మధిర క్రాస్ రోడ్డు వద్ద ఇటీవల వరకు పెద్ద ఎత్తున అసాంఘిక కార్యక్రమాలు జరుగుతూ వచ్చాయి. ఈ ప్రాంతానికి హిజ్రాలతో పాటు, మహిళలు కూడా వస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. రాత్రి 8 గంటలు దాటితే చాలు హిజ్రాలు, మహిళలు వైరా బోనకల్ ప్రధాన రహదారిపై మధిర క్రాస్ రోడ్డు వద్ద రోడ్డుపైకి వచ్చి బహిరంగంగానే లైట్లు వేస్తూ విటులను ఆకర్షిస్తున్నారు. ఇటీవల ఖమ్మం సీపీ సునీల్ దత్ గంజాయి, అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా టాస్కోఫర్స్ ఏర్పాటు చేశారు. ఈ టాస్క్ ఫోర్స్ గత కొన్ని రోజుల క్రితం మధిర క్రాస్ రోడ్డు వద్ద రాత్రి సమయంలో విస్తృతంగా దాడులు చేశారు. కొన్ని వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ కూడా చేశారు. దీంతో అసాంఘిక కార్యక్రమాలు 90 శాతం వరకు నిలిచిపోయాయి. టాస్క్ ఫోర్స్ దాడులు ఫలితాలు ఇస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవల పేకాట కూడా చాలా తగ్గినట్లు ఆయా ప్రాంతాల వాసులు అంటున్నారు. పేకాట రాయుళ్ళు ఇక్కడ నుంచి ఆంధ్ర ప్రాంతానికి మకాం మార్చినట్లు కూడా ప్రచారం సాగుతుంది. మొత్తం మీద ఖమ్మం టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులతో బోనకల్ మండలంలో గంజాయి అక్రమార్కుల, అసాంఘిక దారుల గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయి

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం జరిగింది. జాతీయ జెండాను గ్రామ స్పెషల్ ఆఫీసర్ విజయరాజు ఎగరవేసినారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బుద్దే చిరంజీవి,గ్రామ మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, మండల సిపిఎం నాయకులు ఆలస్యం రవి, కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్,ఎల్లంపల్లి అప్పారావు,బైరు వెంకటేశ్వర్లు,పడిశాల ప్రసాదు,ఆలస్యం రమేష్ ,గ్రామపెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయిన కొండలు, కంభంపద్మ,భహాటం ఫణి రాజు, కందిమళ్ళ బుచ్చి బాబు, మందరాజ్కుమార్, భాషా సాహెబ్,పడిశాల గోపయ్య,తురక వెంకటేశ్వర్లు,పడిశాల యశోద, ఓర్సు పుష్ప,ఐకెపి విఓఏ లు గురిజాల విక్టోరియా,హెప్సిబా, మంద శిరీష పాల్గొన్నారు .

## ముగిసిన మూడు రోజుల శిక్షణ...



టైమ్స్ ఆఫ్ వార్త ఐ బాన్సువాడ:

అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల పాటు ఇస్తున్న శిక్షణ బుధవారం నాటితో ముగిసింది. తాడ్కూరు గ్రామంలోని రైతు వేదికలో జరిగిన ముగింపు శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ సౌభాగ్య మాట్లాడుతూ పోషన్ బి, పడై బి, అనే పేరుతో మూడు రోజుల శిక్షణ జరిగిందని అన్నారు. పిల్లలకు పోషకాహారం ఇవ్వడం, ప్రీ స్కూల్ ద్వారా ఆటపాటలు నేర్పడం అంగన్వాడీలో జరుగుతుందని, దానిని మరింత మెరుగుపరచడానికి ఈ శిక్షణ ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ప్రాజెక్టు పరిధిలోని వివిధ మండలాల టీచర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బిజెపి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం నాచుపల్లి, గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త తండ్రి బండపల్లి రాములు, ఇటీవల మృతి చెందడంతో, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అనంతరం కంశేట్ పల్లి, గ్రామానికి చెందిన మంగలి రఘు కొన్ని రోజుల క్రితం మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడుతూ, తండ్రి మరణించడం, వల్ల అధర్య పడవద్దని మీకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అలాగే మీ కుటుంబ సభ్యులకు బిజెపి పార్టీ ఎల్లప్పుడు, అందు బాటులో ఉ ంటుందని బాధిత కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చారు, ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు,బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి బీజేపీ జిల్లా కార్య దర్శి శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, బీజేపీ కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ శంకర్,నాగరాజు, దత్తాత్రి, లక్ష్మణ్ , రాంగోపాల్ రెడ్డి, రవికాంత్, అశ్విన్, విశాల్,జాల్ల సాయిలు,బాధిత కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

(మొదటి పేజీ తరువాయి)..

డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం.

## శివాలయం చైర్మన్ గా శ్రీ యార్లగడ్డ శ్రీను ప్రమాణ స్వీకారం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానాల ధర్మకర్తల మండలి చైర్మన్ గా శ్రీ యార్లగడ్డ శ్రీనివాసరావు బుధవారం ఉదయం శివుని ఆలయంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా క్షేత్ర సాంప్రదాయం పాటిస్తూ శ్రీను మండలి సభ్యులతో కలిసి శంభు లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఆలయ మహాద్వారం దేవాదాయ శాఖ అధికారులు నూతన సభ్యులందరికీ స్వాగతం పలికారు. ఆలయంలో ధ్వజ స్థంభం వద్ద శాఖ అధికారులు శ్రీనివాసరావు తో ప్రమాణం చేయించారు. అనంతరం ఆయన పరమేశ్వరుడిని దర్శించుకోగా పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మరీదు తిరుపులు మిగతా నాయకులతో కలసి చైర్మన్ మరియు సబ్యులందనిశాలువతో సన్మానించారు.అనంతరం ధర్మకర్తల మండలి సభ్యులుగా శ్రీ బాణోత్ జ్వాల, శ్రీ వరికుటి వెంకటి, శ్రీ పాసంగులపాటి అనిల్, శ్రీమతి మోదుగు మరియమ్మ, ఆచార్య శ్రీ పిప్పర్లపాటి వెంకటేశ్వర్లు లు ప్రమాణం స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గాలి దుర్గారావు, తోటపల్లి స్వామి, గుండపనేని సుధాకర్ రావు, బీపీ నాయక్, పోటు వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, పాసంగుల పాటి కోటేశ్వరరావు,చేబ్రోలు వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, యార్లగడ్డ కృష్ణయ్య, మోర్ల వంశీ, గుగులోత్ వేణు, గాలి రాము, అంతోటి వెంకటేశ్వర్లు, జయకుమారి, హైమవతి, వరలక్ష్మి, అరుణ్, అంజ్జయ్యా, సంజీవరావు, శ్రీకాంత్, సాయినాథ్ లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్
# నూతన అధ్యక్షురాలిగా పిన్నూరి మహాదేవి ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ప్రాజెక్టు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నూతన అధ్యక్షురాలిగా మరోసారి పిన్నూరి మహాదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆమెతోపాటు కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు.శివగంగ,రాధ,వజ్రమని,ప్రధాన కార్యదర్శిగా బీర్కూర్ మండలానికి చెందిన సవిత కోశాధికారిగా బోర్లామ్ విజయలక్ష్మి, సహాయ కార్యదర్శిగా గౌరీ, రోజా,రేణుక సోషల్ మీడియా ఇన్చార్జిగా అనురాధ,సలహాదారులు సంగ మని,సరిత ఎన్నుకున్నారు.

**సిడిపిఓ ను కలిసిన నూతన కమిటీ...**

నూతనంగా ఎన్నికైన అంగన్వాడీ యూనియన్ కమిటీ బుధవారం సిడిపిఓ సౌభాగ్యను కలిశారు. అందరము కలిసి పేదలకు ప్రభుత్వం ఫలాలు అందిద్దామని అన్నారు. టీచర్లకు పని భారం ఎక్కువ సామరస్య పూర్వకంగా, సానుకూలంగా చేసుకుందామని అన్నారు.

**యూనియన్ బిల్డింగ్ కోసం ప్రయత్నిస్తా....**

టీచర్లందరూ హెల్పర్లతో కలిసి యూనియన్ బిల్డింగ్ ఏర్పాటు కోసం ప్రయత్నిస్తానని అన్నారు.



మహిళలు ఎక్కడైనా కూర్చొని మాట్లాడుకోవాలంటే ఇబ్బందిగా ఉందని యూనియన్ బిల్డింగ్ ఉంటే సౌకర్యంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి ఈ విషయం గతంలో తీసుకెళ్లడం జరిగిందని, ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పాట ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తున్న ప్రాధాన్యత, మహిళా శక్తి పథకం పై డి ఆర్ డి ఎ కల్చరల్ కో ఆర్డినేటర్ ఆష్ట గంగాధర్ రచించిన పాటను ప్రజా పాలన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్, నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి, సీపీ సాయి చైతన్య, పిడి డి ఆర్ డి ఎ సాయి గౌడ్, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గడుగు గంగాధర్, నూడా చైర్మన్ కేశ వేణు, మానాల మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, కవితారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై భగవాన్ శ్రీ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి పి. నర్సయ్య, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగాధర్, విశ్వకర్మ కులాల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ను కలిసిన అంబేద్కర్ నగర్ యూవకులు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రహదారులపై స్పీడ్ బ్రేకర్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయని బోధన్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీ యూవకులు వార్డ్ ఇంచార్జ్ చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్నతో కలిసి సబ్ కలెక్టర్ వికాస్ మహతో ను కలిశారు.బోధన్ బై పాస్ కు ఇరువైపుల అంబేద్కర్ కాలనీ ఉ ండడంతో హైవే పై ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. స్పీడ్ బ్రేకర్లు లేక పోవడంతో వాహనాల అతివేగనికి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.వారానికి ఒకరు ప్రమాదానికి గురవుతున్నారని అన్నారు.రోడ్డుకు ఇరువైపులా కాలువపై కాల్వర్టులు నిర్మించాలని కోరారు.సబ్ కలెక్టర్ స్పందించి నేషనల్ హై వే అదికరులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ప్రమోద్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో శశాంక్ ,శివరాజ్ ,నిఖిల్ ,కిరణ్ ,నిఖిల్ ,చింటూ ,ప్రసాద్ ,రాహుల్ ,తదితరులున్నారు.

## సాలురలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం...




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలూర మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు నిర్వహించారు. తహసిల్దార్ శశిభూషణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్, ఎంఇఓ మంజూష,సొసైటీ చైర్మన్ అల్లే జనార్దన్, నాయకులు, అల్లే రమేష్,ఇల్తెపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 18-09-2025
5

## వరద బాధిత కుటుంబాలకు డ్రై రేషన్ కిట్లు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి

సమాజ మద్దతును హృదయపూర్వకంగా ప్రదర్శిస్తూ, విశ్వప్రగామి ట్రస్ట్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో వరద బాధిత 300 కుటుంబాలకు డ్రై రేషన్ కిట్లను బుధవారం పంపిణీ చేసింది. ఇటీవలి వరదల తర్వాత వచ్చిన సవాలుతో, ఈ కష్ట సమయంలో వారికి సహాయ పడటానికి నిత్యవసర సరుకులు అందించారు.డ్రై రేషన్ కిట్లలో బియ్యం, పప్పులు మరియు ఇతర ప్రధాన వస్తువులతో సహా చెడిపోని ఆహార పదార్థాల జాగ్రత్తగా ఎంపిక చేయబడినవి ఉన్నాయన్నారు. ఈ కిట్లు బాధిత కుటుంబాల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో చాలా సహాయపడతాయనీ అన్నారు. ఈ క్లిష్ట కాలంలో వారికి ఉపశమనం మరియు ఓదార్పునిస్తాయనీ విశ్వప్రగామి ట్రస్ట్ సంస్థ డైరెక్టర్ ప్రభుదాసు అన్నారు. విశ్వప్రగామి ట్రస్ట్ వరదల తర్వాత సమాజానికి మద్దతు ఇవ్వడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తోంది. బాధిత వారికి ఉపశమనం మరియు సహాయం అందించడానికి వారి విస్తృత ప్రయత్నాలలో డ్రై రేషన్ కిట్ల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కిట్లను పొందిన వారు విశ్వప్రగామి ట్రస్ట్ వారి దయ మరియు దాతృత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రవి, మోజెస్, ప్రదీప్, రాజేష్, చంద్ర, తీమోతి, వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సెప్టెంబర్ 17 సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లింగమనేని నళిని శ్రీ, జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చరిత్ర అధ్యాపకులు అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు జోనాతాన్ బాబు , రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేందర్, ప్రేమ్ కుమార్ రెడ్డి, శాంతి ప్రియ, గ్రంథాలయ పాలకుడు మోహన్ అధ్యాపకేతర సిబ్బంది యుడిసీ మదర్, జస్వంత్ ,బుజ్జమ్మ, అరుణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు వేదికలలో జెండా వందన కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని అన్ని రైతు వేదికలలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జెండా వందన కార్యక్రమాలు నిర్వహించారు. నాగులవంచ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఏ ఈ ఓ బంధం కళ్యాణి జెండాను ఎగరవేసినారు .కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు ఆలస్యం రవి,మాజీ నీటి సంఘం అధ్యక్షులు ఎల్లంపల్లి అప్పారావు , గ్రామ పెద్దలు కోలేటి పెద్ద బ్రహ్మం, ఆలస్యం శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు వినోబా, ఆలస్యం కృష్ణమూర్తి, బొడ్డు రాములు తదితరులు పాల్గొన్నారు.

## బైక్, డీసీ ఎం డి...ఒకరి పరిస్థితి విషమం.



టైమ్స్ ఆఫ్ వార్త ఝ బాన్సువాడ:

బైక్‌ను డీసీఎం ఢీకొని ఒకరు తీవ్రంగా గాయపడ్డ ఘటన నస్రుల్లాబాద్‌లోని నిజాంసాగర్ కాలువ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లం మండలం తిమ్మానగర్ గ్రామానికి చెందిన సాకలి సాయిలు, కుమ్మరి విఠల్ కలిసి వ్యవసాయ పనుల నిమిత్తం ఎరువులు తెచ్చుకునేందుకు బోధన్ వైపు బైక్‌పై బయలుదేరారు.ఈ క్రమంలో నస్రుల్లాబాద్ మండలం నిజాంసాగర్ కాలువ వద్ద బైక్‌ను డీసీఎం ఢీకొట్టింది. దీంతో వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. వారు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమచికిత్స అందించారు. కుమ్మరి విఠల్ స్వల్పగాయాలతో బయటపడగా.. సాకలి సాయిలు కుడిచేయి పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. దీంతో క్షతగాత్రుడిని అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ ప్రసాద్, పైలట్ శ్రీకాంత్ నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు"

## క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక ధృడత్వానికి తోడ్పడతాయని ఏరియా వర్క్ షాప్ ఎస్ఈ హరికృష్ణ, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ లు తెలిపారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం ఏరియా వర్క్స్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో 61వ క్రీడా వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన అవుట్ డోర్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు వారు హాజరై పోటీలను ప్రారం భించారు.హరికృష్ణ, మల్లేష్ లు మాట్లాడుతూ, సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతిఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహు మతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని తెలిపారు. క్రీడాకారులు పని చేస్తున్న యువ ఉద్యో గులను క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఈ పోటీలో కాసీపేట 2 గ్రూప్ జట్టు విజేతగా, కేకే గ్రూప్ జట్టు రన్నర్ గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ, క్రీడల గౌరవ కార్యదర్శి ఎం కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## హనుమాజీపేట్ పీహెచ్సీలో ఉచిత కంటి ఆరోగ్య శిబిరం..



టైమ్స్ ఆఫ్ వార్త ఝ బాన్సువాడ:

మహిళల ఆరోగ్యం గురించి కేంద్రప్రభుత్వం పత్యేకంగా స్వస్థనారి శ్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగినది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హన్మాజీపేట పరిధి లో బుధవారం నాడు కంటికి సంబందించిన క్యాంప్ నిర్వహించడం జరిగింది. తేది 17.9.2025 నుండి 2. 10 . 2025 వరకు క్యాంప్ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం లో మహిళలకు దీర్ఘకాలిక వ్యాధులు , హైపర్టెన్షన్ , మధుమేహం , టీబీ, గుండె పోటు , పక్షవాతం, రక్తకణాలు దెబ్బతినడం , కంటి చూపు తగ్గడం మొదలగు వాటి గురించి స్క్రీనింగ్ నిర్వహించి టెస్ట్ లు కూడా చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారులు, మెడికల్ ఆఫీసర్ ఇమ్రాన్ , కంటి స్పెషలిస్ట్ డాక్టర్ విజయ్ భాస్కర్ , సూపర్వైజర్ స్టాఫ్ , ఫార్మసీ ఆఫీసర్ , డేట ఎంట్రీ ఆపరేటర్ , ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొనడం జరిగినది.

# 19న చలో ఏఐటియుసి ఆద్వర్యంలో జిఎం కార్యాలయం

### జిఎం కార్యాలయం ఎదుట ధర్నాను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణికి 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నికర లాభాలను ప్రకటించి, అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)ఆధ్వర్యంలో నిర్వహించు చలో జిఎం కార్యాలయం కార్యక్రమంలో భాగంగా ఏరియా జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించు ధర్నా కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని యూనియన్ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం ఏరియాలోని కేకే 5 గనిపై చలో జిఎం కార్యాలయం కార్యక్రమం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని, కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశాలలో ప్రధాన డిమాండ్లైన సొంతింటి కల, పెర్క్స్ పై ఐటి యాజమాన్య తిరిగి చెల్లించడం తదితర డిమాండ్లపై ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి యాజమాన్యం సర్కారు సంఘం అయిన ఐఎన్టీయూసీ తో ములాఖాత్ అయ్యి కార్మికుల సమస్యలను నిర్వీర్యం చేయడానికి జరుగుతున్న కుట్రలను




నిలువరించడానికి కార్మిక వర్గం సమాయత్తమై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి సోమిశెట్టి రాజేష్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, రామకృష్ణాపూర్ ఉపాధ్యక్షుడు లింగయ్య, కేకే 5 పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, యూనియన్ నాయకులు సట్ల కొండయ్య, ఊరుకొండ శ్రీకాంత్, ప్రేమ్ లాల్, సంతు, హేమ చందు లు పాల్గొన్నారు.

## బాన్సువాడ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు...

### జండా ఆవిష్కరణ...రక్తదాన శిబిరం...

### అన్న ప్రసాద వితరణ మహోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ విమోచన దినోత్సవం బాన్సువాడ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను బిజెపి మాజీ ఎమ్మెల్యే బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ ఎగరవేయడం జరిగింది అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా బాన్సువాడ పట్టణం అయ్యప్ప మందిరంలో నరేంద్ర మోడీ పేరుపైన అర్చన అభిషేకం అన్నదానం నిర్వహించడం జరిగింది అనంతరం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మెగా రక్తదానం శివదం నిర్వహించడం జరిగింది అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈసందర్భంగా బిజెపి మాజీ ఎమ్మెల్యే బాన్సువాడ నియోజకవర్గం ఇన్చార్జ్ ఎండాల లక్ష్మీనారాయణ (భాయ్ సాబ్) మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రము 1947 ఆగస్టు 15 నాడు స్వాతంత్రం రాగా మన తెలంగాణ ప్రాంతానికి మాత్రం 1948 సెప్టెంబర్ 17 నాడు స్వాతంత్రం రావడం జరిగిందని, అప్పటి రజాకారులు మన తెలంగాణ ప్రజల ప్రాణాలు తీయడంతో పాటు మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసే భయభ్రాంతులకు గురిచేయడం జరిగింది. ఎంతోమంది త్యాగఫలంగా తెలంగాణకు విమోచనం వచ్చిందని, గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే తెలంగాణలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం గా అధికారులకు నిర్వహిస్తామని మోసం చేసిందని. ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటని. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నాడు హైదరాబాదులో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమే వస్తుందని అప్పుడు తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుతామని. ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి, బిజెపి రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, మక్కన్న అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు చిరంజీవి, ఉమేష్. నాగరాజు. దత్తు, ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, అనిల్, రామకృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్, సాయిలు, మోహన్ రెడ్డి, విఠల్ రెడ్డి, నసురాబాద్ మండల అధ్యక్షులు చందూరి హనుమాన్లు, బీర్కూర్ మండల అధ్యక్షులు సాయికిరణ్, బిజెపి నాయకులు సాయిబాబా, చీకటరాజు, పాశం భాస్కర్ రెడ్డి, కొండని గంగారం, అశ్విన్ గుప్త, విశాల్, సాయి రెడ్డి, శంకర్, అంజయ్య, సంతోష్, నాగరాజ్, లక్ష్మణ్, రాజిరెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## బోనకల్‌లో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ధర్మమే తన ఊపిరిగా జీవిస్తున్న దేశ హితమే తన అభిమతంగా నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయం గా పాలన సాగిస్తు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో ప్రాథమిక ప్రజా వైద్యశాల నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు బిజెపి మండల కమిటీ తరఫున నరేంద్ర మోడీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్ ,జిల్లా ఓబీసీ ప్రధాన కార్య దర్శి జంపాల రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశు రాం ,ఓబిసి మండల అధ్యక్షుడు మరిదు పరశురాముడు, బిజెపి నాయకులు బోయినపల్లి గోపాల్ ,బి,రామారావు, నాగ శివాజీ, తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆరోగ్యంకోసం స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్

### నిజామాబాద్‌లో కలెక్టర్, ఎమ్మెల్యే శిబిరాలు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్

మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిస్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్‌లి కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోడి ప్రారంభించారు. అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుందని జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ శటీ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజశ్రీ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. దుబ్బా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఎమ్మెల్యే సూర్యనారాయణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ ఆరోగ్య కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళా లబ్ధిదారులను గుర్తించి, ప్రత్యేక వైద్య శిబిరాలకు తరలించాలి. అవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేయాలని సూచించారు. శిబిరంలో ఎత్తు, బరువు, బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలతో పాటు గైనకాలజిస్ట్ డాక్టర్ ఇందు, చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ అవంతిక, పిల్లల వైద్యుడు డాక్టర్ అజయ్, మానసిక నిపుణుడు డాక్టర్ అరుణ్‌కుమార్, ఈఎన్‌టి నిపుణుడు డాక్టర్ నాగ నాయక్ తదితరుల సేవలు అందించబడ్డాయి. అదనంగా, ఆయుష్ వైద్య పరీక్షలు, మాత-శిశు ఆరోగ్యం, జీవనశైలి వ్యాధులు, ఆహారపు అలవాట్లు, యోగా-ప్రాణాయామంపై అవగాహన కల్పించారు. జిల్లాలో మొత్తం 10 ప్రత్యేక వైద్య శిబిరాలు, 29 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో సాధారణ శిబిరాలు నిర్వహించారు. అలాగే లిరాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమంలి ఆధ్వర్యంలో 15 పాఠశాలలో 1706 మంది విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. 1580 మంది కిశోర బాలికలకు నెలసరి శుభ్రతపై కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చింతియాన్ మావి, డాక్టర్ అంజన, డాక్టర్ నాగరాజు, కార్పొరేటర్ ప్రవల్లిక శ్రీధర్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (18-09-2025)_times of varha main (13-2).qxd 9/18/2025 6:36 AM Page 6

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# తెలంగాణ పోరాట యోధుల పటిమను భావి తరాలకు తెలియజేయాలి

## నిజామాబాదును ఇందూరు జిల్లాగా మార్పు చేయాలి

## నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు దినేష్ కులాచారితో కలిసి అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు 1947 ఆగస్టు 15న భారతదేశనికి స్వాతంత్రం లభించి దేశం నలుమూలల సంబరాలు జరుపుతుంటే దేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థానం మాత్రం ఆనాడు నిజాం నిరంకుశ పాలనలో బందీగా ఉండటం జరిగిందన్నారు. కాసిం రాజ్వి లాంటి క్రూర మృగాలు మన తెలంగాణ ఆడబిడ్డల మానాలు దోచుకుని బట్టలిప్పి బతుకమ్మ ఆడించిన సందర్భంలో ఎదురు తిరిగిన ఎందరో తెలంగాణ సాయుధ పోరాట వీరులను సజీవంగా దహనం దుర్మార్గుడు నిజాం నవాబు అని అన్నారు. పోరాడితే పోయేది ఏమీ లేదని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రాంజీగోండ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ,దాశరథి కృష్ణమాచార్యులు, షోయబుల్లా ఖాన్ ఎందరో మహనీయులు నిజాంకు ఎదురుతిరిగి ప్రాణాలు అర్పించారని అన్నారు. తెలంగాణ బిడ్డల ఆత్మగోషాను అర్థం చేసుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో (పోలీస్ యాక్షన్ )తో నిజాం మేడలు వంచి, నిజాం కబంద హస్తల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ బిడ్డలకు 1948 సెప్టెంబర్ 17న నిజమైన స్వాతంత్రం లభించిందని పేర్కొన్నారు. తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవనికి ప్రతీక అయినా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపకుండా గత ప్రభుత్వం టిఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ తెలంగాణ బిడ్డల ఆత్మ గౌరవాన్ని ఓ వర్గం దగ్గర తాకట్టు పెడుతున్నాయని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను గుర్తించి, తెలంగాణ బిడ్డల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అధికారికంగా నిర్వహించడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. నిజాం నవాబు నిరంకుశ పాలనకు ఎదురుతిగిన తెలంగాణ పోరాట వీరుల పటిమను భావి తరాలకు తెలియజేయాలన్నారు. నిజాం ఆనవాళ్ళను పూర్తిగా చెరిపివేయాలి అందులో భాగంగా నిజామాబాదును ఇందూర్ జిల్లాగా పేరు మార్చాలని డిమాండ్ చేసారు. తెలంగాణ ఉద్యమానికి ఉపిరి పోసిన ఉస్మానియా యూనివర్సిటీ, నిజాం



కళాశాల పేర్లు మార్చి నిజాంకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన తెలంగాణ బిడ్డల పేర్లు పెట్టాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు న్యాలం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పాలేపు రాజు, జిల్లా కార్యదర్శి జోతి, జిల్లా బీజేపీ నాయకులు, బీజేపీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం కోసం పోరాడిన గొప్ప యోధుడు పెరియార్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సామాజిక సమానత్వం కోసం దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే గొంతెత్తిన పెరియార్ గొప్ప యోధుడని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె తెలిపారు. బుధవారం పెరియర్ ఇవి రామస్వామి 146వ జయంతి సందర్భంగా జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణం గాంధీనగర్ లో గల టీబీఎస్ఎస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా పెరియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాజలింగు మోతె మాట్లాడుతూ, ఒకవైపు బ్రిటిష్ పాలకులను ఎదిరిస్తూనే, బలహీన వర్గాల ప్రజల విముక్తి కోసం, మహిళల స్వాభిమానం కోసం, సామాజిక సమానత్వం, చైతన్యం కోసం పెరియార్ తీవ్రంగా కృషి చేశారని తెలిపారు. పీడిత ప్రజల్లో సామాజిక స్ఫూర్తిని, ప్రేరణ రగిలించిన సమరశీలి పెరియార్ రామస్వామి అని కొనియాడారు. 21వ శతాబ్దంలో జీవిస్తున్న మనం సామాజిక చైతన్యం, సామాజిక న్యాయం కోసం ఒక అడుగు ముందుకేసి తెగించి, లక్ష్యాన్ని సాధించాలని పిలుపు నిచ్చారు. పెరియార్ ఆలోచన విధానం, సిద్ధాంతాలు మనకు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీఎస్ఎస్ నాయకులు గంధం బాబురావు, వేల్పుల మల్లేష్, లింగంపల్లి శ్రీనివాస్,కాంపెల్లి శ్రీకాంత్, యువజన నాయకులు నిహార్, అక్షర్, అభిలాష్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్లో గల సంజయ్ గాంధీ విగ్రహం ఆవరణలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మొదటగా తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు జోహార్లు తెలియజేస్తూ, గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం వెనుకబడిన రాష్ట్రంగా ఉందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక గత పది సంవత్సరాల కాలంగా పరిపాలించిన గత ప్రభుత్వ నిరంకుశ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సౌకర్యం జరగలేదని , రాష్ట్ర అభివృద్ధి పేరిట గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ అధికార దుర్వినియోగం చేసి అక్రమ సంపాదన సంపాదించారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని పేద ప్రజలు లబ్ది పొంది, సంతోషంగా ఉంటున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీ తో గెలిపిస్తారు భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొత్కు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, ఆకారం రమేష్, నేరువట్ల శ్రీనివాస్,ఎండి జమీల్,సుకూర్,కనకం రాజు, మంకు రమేష్ ,పైడిమల్ల నర్సింగ్, బూడిద శంకర్, నర్సోజి, బండి శంకర్, రాచర్ల గణేష్, సట్ల సంతోష్, ఎర్ర రాజు,ఎండి షరీఫ్, ఇసాక్, వెంకటాద్రి, కడలి శ్రీనివాస్, సుద్దాల రాజకుమార్, తుంగపిండి విజయ్,వీరు,అంజి, నామాని ముత్తయ్య, రాకం సంతోష్ , సునీల్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు నీరటి వెంకటేష్, మాయ తిరుపతి, రాయబారపు కిరణ్, మూడరపు శేఖర్,చిప్పకుర్తి శశిధర్, అయాన్ లు పాల్గొన్నారు.

# టీజిఈజేఏసి పోరాటాలతో మరో విజయం

## జిఓ 317 బాధిత ఉద్యోగులకు ఊరట



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఈజేఏసీ) పోరాటాలతో జేఏసీ మరో విజయం సాధించిందని, జేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కే వనజా రెడ్డి లు బుధవారం ప్రకటనలో తెలిపారు. టీజిఈజెఏసి నిరంతర పోరాటం వలన జిఓ నెంబర్ 317 బాధిత ఉద్యోగుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటేషన్, బదిలీలకై సెప్టెంబర్ 16, 2025న జీఓం నెంబర్ 190 విడుదల చేసిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా టిజిఈజేఏసి తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉద్యోగుల క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, సభ్యులు, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మహేష్ దత్, స్పెషల్ సిఎస్ జిఏడి సర్వీసెస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జీవో నెంబర్ 317 బాధిత ఉద్యోగులకు న్యాయం చేయాలని నిరంతరం శ్రమిస్తూ, పాటు పడుతూ జీఓ నెంబర్ 190 విడుదలకు విశేషంగా కృషిచేసిన టీజీఈజెఏసి చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్ రావు లకు సైతం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఈజెఏసి కో చైర్మన్లు పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, ధరణికోట వేణుగోపాల్, పోడేటి సంజీవ్, ఏ రమేష్, బి వెంకటేశ్వర్లు, పి సత్తయ్య, ఆర్ రవి, జి సుమిత్, డిప్యూటీ చైర్మన్ భూముల రామ్మోహన్, వైస్ చైర్మన్లు ఎస్ గంగాధర్, జయకృష్ణ, రాజవేణు, బి రవీందర్, బి శ్రావణ్ కుమార్, మోహ్సిన్ అహ్మద్, పబ్లిసిటీ కార్యదర్శి జాడి రామ్ కుమార్, కార్యదర్శి తంగళ్లపల్లి తిరుపతి, టీఎన్జీవోఎస్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుమార్, నరేందర్, వెంకటేష్, యూసఫ్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం, దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్లో ప్రాంతంలో జాతీయ జెండాను బిజెపి నాయకుడు అందుగుల శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు అందుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ, 1947లో దేశానికి స్వతంత్రం వచ్చింది కానీ తెలంగాణ మాత్రం నిజాం ప్రభువుల గుప్పెట్లో ఉందని, నిజం ప్రభువుల నుంచి విముక్తి కోసం ఆరోజు తెలంగాణ ప్రజలు పోరాటాలు చేశారని తెలిపారు. నాటి హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో ఆపరేషన్ పోలో తో తెలంగాణ నిజాం నుంచి విముక్తి లభించిందని తెలిపారు. అలాగే 2014 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం దీన్ని అధికారికంగా ప్రకటించకపోవడం చాలా బాధాకరమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు జనార్ధన్, పట్టణ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, పట్టణ ఇంచార్జ్ సంజీవరావు, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోతునూరి రాజేందర్, పట్టణ ఉపాధ్యక్షులు శనిగారపు శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి సత్యంబాబు, నాయకులు రాములు, కళ్యాణం శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హెూదాలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డిప్యూటీ సీఈఓ సాయన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌డిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాదు రూరల్



ఎన్ డిసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్ రెడ్డి మాతృ మూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించ డంతో మోపాల్ మండలం బోర్గం పి గ్రామం లోని చంద్రశేఖర్ రెడ్డి నివాసనికి వెళ్లి నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పరా మర్శించారు. వారి కుటుంబనికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎ ఏం సి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ఫిషరీ చైర్మన్ శ్రీనివాస్, పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, బాడ్సి పిఎసిఎస్ చైర్మన్ మోహన్ రెడ్డి, మునిపల్లి సాయరెడ్డి, మోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి, అశోక్, తదితరులు వున్నారు.

# “పర్యాటకులను ఆకర్షించేలా మినీ ట్యాంక్ బండ్‌ను తీర్చిదిద్దాలి”



## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

## రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రఘునాథ చెరువు మినీ ట్యాంక్ బండ్ ప్రదేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మినీ ట్యాంక్ బండ్ తో పాటు న్యాల్ కల్ రోడ్ ఆర్టీసీ డిపో-2, పద్మానగర్, గౌతంనగర్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రదేశాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి అనువైన పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద ఆహ్లాదకర వాతావరణం, ఉద్యానవనం, చిన్నారుల కోసం ప్లే జోన్ తదితర వసతులు ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుపయోగంగా ఉన్న బాక్స్ క్రికెట్ ను వినియోగంలోకి తెచ్చేందుకు వీలుగా దీని నిర్వహణను ప్రైవేట్ వారికి వేలంపాట ద్వారా కేటాయించాలని ఆదేశించారు. రఘునాథ చెరువులో బోటింగ్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ మడిగెలకు పూర్తి స్థాయిలో అద్దె వసూలు చేయాలని, ప్రస్తుతం ఇందులో ఉంటున్న వారు అద్దె చెల్లించకపోతే వారి ఒప్పందాన్ని రద్దు చేసి కొత్త వారికి మడిగెలు అద్దెకు ఇవ్వాలని సూచించారు. దీనివల్ల నగరపాలక సంస్థకు ఆదాయం సమకూరుతుందని అన్నారు. పర్యాటకులను ఆకర్షించేలా పచ్చదనాన్ని పెంపొందిస్తూ, మరింత ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని అన్నారు. అనంతరం పద్మానగర్, న్యాల్కల్ రోడ్, గౌతంనగర్ లలో చేపట్టనున్న ఇంజనీరింగ్, రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించిన ప్రదేశాలను కలెక్టర్ సందర్శించి, అధికారులకు సూచనలు చేశారు. గౌతంనగర్ లో మంచినీటి ట్యాంక్ కు మరమ్మతులు జరిపించాలని,ట్యాంక్ చుట్టూ నీరు నిలువ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,అదనపు కమిషనర్ రవిబాబు,రెవెన్యూ,టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
18-09-2025


# తెలంగాణ సాయుధ పోరాటాన్ని అణచివేయడానికి నెహ్రూ కుట్ర పన్నాడు

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ ప్రజలకు
### సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినం
### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

1948 సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు విద్రోహ దినమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 1948 సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల పాపయ్య గమాట్లాడుతూ 1942 లో భూ పోరాటం కమ్యూనిస్టు నాయకత్వంలో ప్రారంభం అయ్యిందనీ, రష్యా చైనా విప్లవ గాలులు భారత దేశంలో విస్తున్న తరుణంలో సాయుధ పోరాటం ఉవ్వెత్తున జరుగుతున్న పరిస్థితిలో ఈ ఉద్యమాన్ని అణచి వేయడానికి నిజాంతో ఒప్పందం చేసుకొని నెహ్రూ సర్దార్ వల్లభాయి పటేల్ తో మిలటరీ చర్య చేపట్టారనీ అన్నారు. నిజాం ప్రభువును అణచకుండా సాయుధ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టులను ఊచకోత కోశారనీ, మహిళలలను అర్ధ నగ్నంగా ఊరేగింపులు చేశారనీ అన్నారు. కమ్యూనిస్టులను అణచడానికి నెహ్రూ ప్రధాన కారణమానీ, నెహ్రూ సైన్యం తెలంగాణ ప్రజలకు చేసింది ముమ్మాటికి విద్రోహ దినమే అన్నారు. చరిత్రను ముస్లింలు హిందువుల కోట్లాటగా వక్రీకరణ చేస్తున్నారనీ దీన్ని తిప్పి కొట్టాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య మాట్లాడుతూ తెలంగాణలో భూమి కోసం పోరటం, కాశీం రజ్వీ ఆగడాలకు వ్యతిరేకంగా, భాష సంస్కృతి పై దాడి, రైతులు కూలీలను చైతన్యం చేసి జమీందారులు భూస్వాములు పెత్తందారులు లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున భూ పోరాటం చేసి లక్షలాది ఎకరాలు ప్రజలకు పంచి 3000 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేశారనీ అన్నారు.నిజాం ప్రభువుకు, నెహ్రూకు ఒప్పందాలు జరిగి సర్దార్ వల్లభాయి పటేల్ సైన్యాలు కమ్యూనిస్టులను ఏరివేశారని,కాశీం రజ్వీ నీ పాకిస్తాన్ పోవడానికి ఆనాటి ప్రభుత్వం సహకరించిందనీ అన్నారు.పట్నం పారిపోయిన భూస్వాముల భూములను మళ్ళీ భూస్వాములకు తిరిగి ఇచ్చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం గొప్ప పోరాటం, ప్రజలపై దాడులు జరిగాయి, విముక్తి ప్రాంతం కాకుండా చేశారు. ఆర్ఎస్ఎస్ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనలేదని కానీ నేడు దేశ భక్తి చూపిస్తుందనీ విమర్శించారు. సాయుధ పోరాట స్ఫూర్తితో రైతంగ ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా అధ్యక్షత వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు సాయిరెడ్డి, గంగాధర్, శివకుమార్, రమేష్,భారతి, గోపాల్, సత్యం, మోహన్, రాజేశ్వర్, సాయి కిరణ్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కమీషనరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన సిపి అంబర్ కిషోర్ ఝూ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝూ మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముందుగా అధికారులకు, సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తెలంగాణ కోసం పోరాడి, సెప్టెంబర్ 17న ప్రజాపాలనలోకి వచ్చిన రోజు అని, తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అని తెలిపారు. ప్రజలపై జరిపే హింస పెరిగిపోవడంతో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం భీమ్ వంటి ఎంతోమంది పోరాట యోధులు పోరాటాలు సాగించారని, వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉప ప్రదాని, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చొరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి, నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. ఈకార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఏవో శ్రీనివాస్ , ఆర్ఐ వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని 2 టౌన్ సిఐ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లు ఆర్ఎస్ఐ సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మోడీ పుట్టిన రోజు వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఓబీసీ మోర్చా అర్బన్ శాఖ ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ గారి 75వ పుట్టినరోజు సందర్భంగా గోల్ హను మాన్ చౌరస్తాలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పండ్లు పంపిణీ నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, పసుపు బోర్డ్ చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, విచ్చేసి విద్యార్థులకు పుస్తకాలు పండ్లు పెండ్లు పంచిపెట్టారు. ఓబీసీ మోర్చా అర్బన్ అసెంబ్లీ కన్వీనర్ దుద్దోల్ల గిరిబాబు, ఓబీసీ మోర్చా నాయకులు శీల శ్రీనివాస్, ఐటీ సెల్ అర్బన్ కన్వీనర్ రాజ్ కుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని సన్మానించిన టిఎన్జీవోస్

### సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేమునరేందర్ రెడ్డిని టీఎన్జీవోస్ తరపున సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని సంస్కృతిక కార్యక్రమాలు తిలకించి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వేము నరేందర్ రెడ్డిని టీఎన్జీవోస్ ఎంప్లాయిస్ చేసి చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి బొకే అందజేసి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, శశికాంత్ రెడ్డి, విశాల్, మారుతి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

సెప్టెంబర్ 17 బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో గల శ్రీ కోదండ రామాలయంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి కామారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు ఆధ్వర్యంలో బుధవారం నాడు పార్టీ శ్రేణులతో కలిసి అర్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం బడి పిల్లలకు పండ్లు పంపిణీ చేసి వారి సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రపంచం మెచ్చిన గొప్ప నాయకుడిగా అందరి మన్ననలు పొందుతున్నారని అన్నారు.ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అనుసూరి శ్రీనివాస్, అరిగె నారాయణ, గొడిసెల యాదగిరి గౌడ్, అనిల్ గుప్త ,దుర్గం సంజీవులు ,మిట్ట గంగాధర్, బాస్కల్ల సాయిలు, ఎస్. వి .శర్మ ,సురేష్, కంది పెద్ద మల్లేష్, ర్యాపని మహేష్ ,ఉల్లెంగ గోపి, భరద్వాజ్ శర్మ, ఉల్లెంగ పర్వయ్య, బత్తిని రాజు,రాఘవులు, మల్లయ్య, కిష్టయ్య, సాయిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై కలెక్టర్ సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ నగర పాలక సంస్థ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో సంబంధిత విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారం రోజుల క్రితం నిర్వహించిన సమీక్ష సందర్భంగా చేసిన సూచనలను పక్కాగా పాటిస్తున్నారా, ఏమేరకు ప్రగతి సాధించారు అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరులో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే రెవెన్యూ విభాగం పనితీరులో మార్పు కానరాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మ్యుటేషన్ లకు సంబంధించిన దరఖాస్తులను ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించినప్పటికీ ఎందుకు అలసత్వం వహిస్తున్నారని రెవెన్యూ విభాగం అధికారులను నిలదీశారు. ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. దరఖాస్తుదారులే సంబంధిత పోర్టల్ ద్వారా మ్యుటేషన్ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా నేరుగా నగర పాలక సంస్థ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకుంటే, వారి దరఖాస్తులను కూడా రెవెన్యూ విభాగం అధికారులు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. పన్ను వసూళ్లు, మ్యుటేషన్ తదితర ప్రక్రియలు అన్నీ పూర్తి పారదర్శకంగా జరగాలని, జాప్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఇప్పటికే సుదీర్ఘ కాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. పన్ను వసూళ్లు వంద శాతం జరగాలని, భవన నిర్మాణాలకు అనుమతులు, క్రమద్దీకరణ ప్రక్రియలను వెంటవెంటనే చేపడుతూ నగర పాలక సంస్థకు ఆదాయ వనరులను పెంపొందించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు కమిషనర్ రవిబాబు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవాలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



### ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రతి ఒక్కరూ వారి కుటుంబాన్ని, పరిసరాలను, కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటూ, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, స్వచ్ఛతా హి సేవ 2025 కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన స్వయంగా పాల్గొంటూ, పట్ట ణంలోని యాపల్ పోస్ట్ ఆఫీస్ నుండి ఏరియా సివిల్ కార్యా లయం వరకు గల పిచ్చి మొక్కలను తొల గించారు. ఈ సందర్భంగా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్ ్లడుతూ, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛ క్యాంపెయిన్ లో భాగంగా, జిఎం కార్యాలయంలో గల అవసరం లేని వ్యర్థాలను తొలగించి, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. మహాత్మ గాంధీ ఎటువంటి దేశాన్ని చూడాలని కలలు కన్నారో అది ఒక్క స్వాతంత్ర్య రాజకీయ భారతమే కాదు అని పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన దేశం కావాలని ఆయన సంకల్పించారని తెలిపారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛ తెలంగాణాను సాధించి, తద్వారా స్వచ్ఛభారత్ ను సాధించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోని ఏ దేశం లో నైనా పరిశుభ్రత కనిపిస్తుందంటే దానికి కారణం ఆ దేశ ప్రజలు దానిని పరిశుభ్రంగా ఉంచుతారని, ఇతరులను అపరిశుభ్రత చేయనీయక పోవటమే అని వివరించారు. నేడు పరిశుభ్రత గురించి వేసిన ఈ ముందడుగు తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని తెలిపారు. ఈసందర్భంగా తాము పరిశుభ్రంగా ఉండటంతోపాటు పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయిస్తానని ఉద్యోగులందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ ఏరియా అధ్యక్షులు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకటరెడ్డి, డీజీఎం ఆర్వీఎస్ఆర్కే ప్రసాద్, వీటిసి మేనేజర్ శంకర్, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, సివిల్ ఎస్ఈ రాము, ఏఐటియుసి పిట్ కార్యదర్శి గీతిక, జిఎం కార్యాలయ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
18-09-2025


# కురవి మండల తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన యువ రైతులు

- యూరియా పంపిణీలో అవకతవకలు - అర్హులైన రైతులకు నష్టం
- ఒకరికి ఐదు బస్తాలు - మరొకరికి ఒక్క బస్తా కూడా రాక నిరసన
- అధికారుల నిర్లక్ష్యం, అవినీతి రైతు బతుకును దెబ్బతీస్తుంది
- యువ రైతులు బేతమల్ల సహదేవ్, బానోత్ దేవేందర్, కొల్లూరి గణేష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



కురవి మండలంలో యూరియా పంపిణీ అవకతవకలపై కురవి మండల తాసిల్దార్ కార్యాలయంలో యువ రైతులు బేతమల సహదేవ్, బానోత్ దేవేందర్, గణేష్ లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. కురవి మండలంలోని నేరడ, కురవి, గుండ్రాతి మడుగు సొసైటీ లలో రైతులకు యూరియా పంపిణిలో అధికారులు ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా అవకతవకలకు పాల్పడ్డారని సమగ్ర విచారణ జరుపాలని తహసీల్దార్ కు వివరించారు. స్పందించిన కురవి తహసీల్దార్ సమగ్ర విచారణ జరుపుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యువరైతులు మాట్లాడుతూ.., ప్రభుత్వం సబ్సిడీ ధరకు అందించాల్సిన యూరియా బస్తాలు కొంతమంది అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా అర్హులైన వారికి చేరడం లేదని తీవ్ర ఆరోపణలు చేశారు. నేరడ, కురవి సొసైటీ లో ఒకే వ్యక్తికి ఐదు బస్తాల వరకు ఇవ్వడం, ఇంకొంతమందిని పూర్తిగా విస్మరించడం జరిగింది. ధర విషయంలో కూడా రైతులను మోసం చేశారు. రూ.266కే ఇవ్వాల్సిన యూరియాను "చిల్లర" లేదు అంటూ రూ.300 వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. చిల్లర లేదంటూ రూ.34 అదనంగా వసూలు చేయడం స్పష్టమైన దోపిడీ. ఈ అన్యాయంపై వెంటనే విచారణ జరిపి, అదనంగా వసూలు చేసిన డబ్బును రైతులకు తిరిగి చెల్లించాలి" అని హెచ్చరించారు. సొసైటీ సభ్యులు కలసి ఇలా రైతులను మోసం చేయడం సరికాదన్నారు. టోకెన్లతో ఇష్టారాజ్యంగా యూరియా పంపిణి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ అధికారులు తమకు దగ్గర ఉన్న రైతులకు మూడు నుండి ఐదు బస్తాలు ఇచ్చారని ఆరోపణలు వస్తున్నాయని, అలాగే ప్రభుత్వం సబ్సిడీ ద్వారా పెసరా, కంది తదితర విత్తనాల పంపిణిలో అవకతకలు జరిగాయని సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపెచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూర్తి అదారాలతో కోర్టును ఆశ్రహిస్తామని తెలిపారు.

# తెలంగాణ విలీన దినోత్సవం.. సిపిఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ లోని సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా సిపిఐ పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. ఓమయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947లో భారతదేశాన్ని సంవత్సరం వచ్చిన హైదరాబాద్ ప్రత్యేక సంస్థానంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో భూస్వాములు రజాకార్లు లక్షల ఎకరాల పేదల భూములను ఆక్రమించుకొని ప్రజల భూముల్లో ప్రజలను కూలీలుగా మార్చి దౌర్జన్యాలు చేసే పరిస్థితుల్లో, మహిళలను వ్యవస్థనుగా మార్చి బతుకమ్మలు ఆడించిన దుర్గతానికి వ్యతిరేకంగా, నిజాం నవాబు భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఈ ప్రాంత ప్రజలను ఐక్యం చేసి బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజలతోనే బంధుకులు పట్టించినా చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీని అన్నారు. 3000 గ్రామాలలో దొరలు రజాకారుల వద్ద ఉన్న 10 లక్షల ఎకరాల భూముల్ని కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పోరాడి పంచ్ పెట్టడం జరిగిందని, ఆ పోరాటంలో నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయారని అన్నారు. చారిత్రాత్మకమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరించి హిందూ ముస్లిం పోరాటంగా చక్రీకరించి రాజకీయంగా లబ్ధి పొందాలని బిజెపి చూడటం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని పోరాట నాయకుల విగ్రహాలను ట్యాంక్ బండ్ పై పెట్టాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను పోరాట నాయకుల పేర్లతో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు ముత్యాలు, ఫెరోస్, భానుచందర్, గోవర్ధన్, ఇమ్రాన్ అలీ, పరశురాం, రమేష్, కవితమ్మ, స్వరూప, కండ్లకోయ గంగాధర్, శుభోద్, మహేష్, సుధాకర్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి ఇద్దరు మృతి, ఒకరికి గాయాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండలం దాస్ నగర్- దుర్గానగర్ రోడ్డులో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నందిపేట్ మండలం తల్వేద గ్రామానికి చెందిన నీరడి చింటు (30 సం.) రాలు,ద్విచక్ర బైకపై తన భార్య నీరడి పూజ(25 సం. రాలు),తండ్రి నీరడి నారాయణ (60 సంవత్సరాలు) కలిసి స్వంతపనిమీద - బుధవారం ఉదయం సుమారు 05:30 గంటలకు, హైదరాబాద్ లో ఓ పరీక్ష వ్రాయటానికి నిజామాబాద్ లో బస్సు లో పంపపటాని వెలుచుండగా దాస్ నగర్ మాక్లూర్ రోడ్డులో దుర్గానగర్ తాండా సమీపంలో వాహనం అదుపు తప్పి క్రింద పడగా నారాయణ తీవ్రగాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. చింటూ మరియు పూజాలకు గాయాలు కావడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలో పూజా కూడా మృతి చెందింది. ప్రస్తుతం చింటూ చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై మాక్లూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడమైంది దీనిపై దర్యాప్తు జరుగుతోందని ఎస్ ఐ తెలిపారు.

# వాస్తు శిల్పి, ప్రతిమ శాస్త్ర పితామహుడు విరాట్ విశ్వకర్మ

**ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



వాస్తు శిల్పి, ప్రతిమ శాస్త్ర పితామహుడు విరాట్ విశ్వకర్మ అని ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఏ భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి హాజరై, విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, విశ్వకర్మలు దేశానికి చెందిన సుందర నగరాలను, శిల్పకళా సౌందర్యాలను అద్భుతంగా తీర్చిదిద్దిన వారని తెలిపారు. సమాజంలో మనుషులు సుఖంగా జీవించడానికి అవసరమైన అన్ని రకాల పనిముట్లను, వస్తువులను తయారు చేసే విశ్వకర్మలకు సమాజంలో మంచి గుర్తింపు ఉందన్నారు. మన సంస్కృతిలో విగ్రహాల రూపకల్పనపై భావితరాలకు దిశా నిర్దేశం అందించిన మహనీయుడు విరాట్ విశ్వకర్మ అని, విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం, విశ్వకర్మ వారసులు విజయ్ కుమార్, రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో బుధవారం విశ్వకర్మ జయంతిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కుల మత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ విశ్వకర్మ జయంతి అని తెలిపారు. ఇదే రోజున కన్య సంక్రాంతి సైతం వస్తుందని, విశ్వకర్మ పూజతో పాటు సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు చేయడం వల్ల శుభ ఫలితాలు వస్తాయని భక్తుల విశ్వాసమన్నారు. విశ్వ కర్మ సూర్యుని కిరణాలకు రూపం ఇచ్చాడని, అందుకే ఆయనను పౌరాణిక కాలపు ఇంజనీర్ అని సైతం అంటారన్నారు. విశ్వకర్మ విశిష్టత, ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆకునూరి లక్ష్మినారాయణ,రేవెల్లి రాజయ్య,పుసాల శ్రీనివాస్,ముత్తోజు రాజు,సిరికొండ డింగరాచారి,కటుకోజ్వల వేణు,గొల్లపెల్లి బ్రహ్మచారి,వలబోజు రాజవీరు,వలబోజు బ్రహ్మచారి,వలబోజు కిషోర్,మొగులోజు సాయి,పుసాల రాజేందర్,ఎర్రోజు శ్రీనివాస్,హరీష్ లు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో ప్రజా పాలన దినో త్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వ హించారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ కార్యాలయంలో తహ సీల్దార్ విట్ఠల్ ,మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జాదవ్ కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల కోసం పనిచేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు,అధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

# మైనారిటీ గురుకుల ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల జీతాలలో భారీగా కోత

**పది నుండి పదమూడు వేల కోత**

**ఉద్యోగస్తుల కు ముందస్తు సమాచారం ఇవ్వని ప్రభుత్వం**

**వేతనాల పెంచకుండా.. కోతలా?**

**ప్రభుత్వ వైఖరిని నిరసిస్తున్న ఔట్ సోర్సింగ్ బోధన సిబ్బంది.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మైనారిటీ గురుకులములో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ బోధన సిబ్బంది వేతనాలలో భారీగా కోతలు విధిస్తూ కొత్తగా జీవోను జారీ చేసినది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆర్థిక శాఖ ద్వారా తీసుకువచ్చిన జి. ఓ.ఆర్.టి. నం.1437 ,తేదీ :16. సెప్టెంబర్ 2025 ద్వారా మైనార్టీ వెల్ఫేర్ శాఖ అనుబంధిత తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలో ఏజెన్సీల ద్వారా నియమింపబడి పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ టి.జి.టి. మొత్తము వేతనం రూ.30,810 నుండి రూ.18,200 లకు... పీ.జి.టి. రూ. 33,345 నుండి రూ.28,200 ..జూనియర్ లెక్చరర్ రూ.37,050 నుండి రూ. 18,200 నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఉద్యోగులు అసంతృప్తిని వ్యక్తం చేసినారు. విద్యా సంవత్సరము ప్రారంభమైన మూడు నెలల తర్వాత వేతనాలు పెంచక పోగా, ప్రభుత్వం తగ్గించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా గత రెండు నెలలుగా జీతాలు పెండింగులో పెట్టిన ప్రభుత్వం, అకస్మాత్తుగా ఈ జి. ఓ. విడుదల చేసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల నడ్డి విరిచినదని,పూర్తిగా వేతనాలపై అర్ధరపడి ఉన్న కుటుంబాలను ఆదుకోవలసిన ప్రభుత్వమే తమకు పూర్తిగా వెన్నుపోటు పొడిచి,రోడ్డున పడవేసినదని తీవ్ర ఆందోళన చెందినా ఈ సందర్భంగా మహబూబాబాద్ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు అందజేస్తూ ప్రవేశపెట్టిన నూతన జీవోను వెంటనే వెనక్కి తీసుకొని పాత వేతన పద్ధతిని అమలు చేయవలసిందిగా కోరినారు ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు మహమ్మద్ ఇమాముద్దీన,మహమ్మద్ సాజిద్, సిహెచ్ నాగేశ్వరరావు షేక్ గౌస్మియా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే హిందీ భాష పై పట్టును సాధించాలి

**రోటరీ క్లబ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు దర్శన్ సింగ్ సోఖీ**

**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా**

**హిందీ దివస్ సంబరాలు, విజేతలకు బహుమతులు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

యావత్ భారతదేశం లోనే అత్యధికంగా వాడుకలో ఉన్న హిందీ భాషపై విద్యార్థి దశ నుంచి పట్టును సాధించాలని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షుడు సర్దార్ దర్శన్ సింగ్ సోఖీ సూచించారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక సుభాష్ నగర్ లో గల ఎస్ఎఫ్ఎస్ కాన్వెంట్ హై స్కూల్లో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో హిందీ దివస్ పురస్కరించుకొని వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాసం, వ్యాసరచన, క్విజ్ పోటీలను ఏర్పాటు చేసి విజేతలకు ప్రశంసా పత్రాలను, మెమెంటోలను అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు శ్యాంసుందర్ అగర్వాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థి దర్శన్ సింగ్ సోఖీ హాజరై విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో వాడుక భాషగా మాట్లాడుతున్న హిందీ మూడో స్థానంలో ఉన్నదని, దేశవ్యాప్తంగా అత్యధికంగా మాట్లాడే మన హిందీ భాష విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు నేర్పించాలని, ఎన్నో రాష్ట్రాలకు సంబంధం ఏర్పాటుచే భాషనే హిందీ అని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటులను అందించారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ జోయిస్ థామస్, క్లబ్ కార్యదర్శి గోవింద ఝువర్, కార్య నిర్వహణ అధికారి దిలీప్ కటారియా, రాజ్కుమార్ సుబేదార్, ఆకుల సందీప్, శ్రీకాంత్ ఝువర్, డాక్టర్ అంకిత్ అగర్వాల్, పాఠశాల హిందీ డిపార్ట్మెంట్ సభ్యులు హెచ్వోడి అనుపమ సుబేదార్, వారి సహచర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం పురస్కరించుకొని చింతకాని మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కన్వీనర్ గా కోరిపల్లి శ్రీను ఆధ్వర్యంలో జాతీయపతాకాన్ని ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అనగాని రామారావు చెన్నూరి నాగచారి,వలనకొండ నరసింహారావు, కిసాన్ మోర్చా నాయకులు పులి ప్రవీణ్ యువ మోర్చామండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
18-09-2025



# శంకరపల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

## ప్రధాని నరేంద్ర మోది జన్మదిన వేడుకలు

**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 17**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం, నరేంద్ర మోది జన్మదిన వేడుకలు మండల మున్సిపల్ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి రవి తొండ చారిటబుల్ ట్రస్ట్ (ఛైర్మన్ వ్యవస్థాపకులు) తొండ రవి మాట్లాడుతూ నరేంద్ర మోదిని ఈ దేశ ప్రజలు తమ నెత్తిన పెట్టుకుంటున్నారు అంటే, ఆయనను తమ వాడిగా వారు భావించారని అర్థం. ఆయన అభిమానించే సైద్ధాంతిక భావజాలాన్ని అంగీకరించారనీ అర్థం. నరేంద్ర మోది ఈ దేశంలో గత కొన్నిదశాబ్దాలుగా పెరుగుతున్న అవినీతి, కుంభకోణాలు, దుర్వినియోగ రాజకీయాలను, తమను పట్టి పీడిస్తున్న నిరుద్యోగం, అధికధరలు, ఆకలి, అక్షరాస్యతలేమి వంటి సమస్యలకు తమకో విముక్తి కలిగిస్తాడని ప్రజలు విశ్వసించారని అర్థం.ఒక ముక్కలో చెప్పాలంటే, ఇన్నిదినాలుగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు నరేంద్ర మోది పాలన ఒక ప్రత్యామ్నాయంగా కనిపించిందని అర్థం. నరేంద్ర మోది ఏది చేసిన ప్రజలకు కొత్తగా కనిపించింది అర్థం. ఒక విశ్వాసం, నవీనతను ప్రజలు కోరుకుంటున్నందువల్లే ఇవాళ ప్రజలకు మోది అర్హత దైవం అయ్యాడు. భారతదేశం నా మాతృభూమి, నా కన్న తల్లి, అఖండ భారత్ నా లక్ష్యంగా అందుకు నిర్విరామంగా కృషి చేస్తు 18 గంటలు పని చేస్తున్నారు. ఇటువంటి నాయకుడి జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా వందనం చేసి, నరేంద్ర మోది చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి, సుమారు 500 మంది పేద ప్రజలకు పండ్లు, బ్రెడ్ వితరణ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సీనియర్




నాయకులు మిరియాల కాశీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు నర్సింహా రెడ్డి, చేవెళ్ళ జయరాం రెడ్డి, కిసాన్ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నారేగూడెం నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు కుమార్, అమరేందర్ రెడ్డి, ప్రవీణ్, హరీష్ చారి, భవాని నందు, ఎర్రోళ్ల రాజ్ కుమార్, బోరంపేట ఆనంద్, శంకర్ గౌడ్, బద్దం రామ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గుండ్ర మధు మోహన్ రెడ్డి పాల్గొనారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై కార్పొరేటర్లతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

## ఇప్పటికే ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారు..కృష్ణా రావు



**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై సమీక్ష సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్లాలని ..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పరిచిన తర్వాత ఎటువంటి విధ్వంసాలు జరిగాయి.. అభివృద్ధి ఏ విధంగా కుంటుపడిందో ప్రజలకు చెప్పే బాధ్యత తీసుకోవాలని.. ఇప్పటికే ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని గుర్తు చేశారు... ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా,కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ ,మందడి శ్రీనివాసరావు , మహేశ్వరి శ్రీహరి, సభిహ గౌసుద్దీన్, శిరీషా బాబురావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్దీన్.. ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు సంజీవ్.. జనరల్ సెక్రటరీ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ మహ్మద్ ఖాలిద్ పాషా

**టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**




మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వర్సటైల్ స్కూల్ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ను ప్రిన్సిపాల్ మహ్మద్ ఖాలిద్ పాషా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విరోచిత పోరాట ఫలితంగానే భారతదేశంలో తెలంగాణ అంతర్భాగం అయిందని అన్నారు. ఈ సందర్భంగా అమరుల త్యాగాలను వారు వివరించారు. నిజాం, వారి పోలీసులు, రజాకార్లు ఆకృత్యాలను భరించలేని నాటీ తెలంగాణ ప్రాంతం ఉవ్వెత్తున ఉద్యమం కొనసాగిందని అన్నారు.1947 లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా..నాటి తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్ర్యం లభించలేదని అన్నారు.అప్పటి దేశ హోం శాఖ మంత్రి గా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేషమైన కృషి వల్ల అప్పటి నిజాం రాజు పై దండయాత్ర చేసి తెలంగాణా ప్రాంతాని దేశంలో విలీనం చేసారని వివరించారు. తెలంగాణ కు స్వాతంత్ర్యం 17 సెప్టెంబర్ 1948 నా పూర్తి స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

## జిల్లా కలెక్టర్, ఎస్పీ లను ప్రత్యేకంగా అభినందించిన :: ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**



బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు, జాతీయ జెండా ఆవిష్కరించి జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రసంగించారు,ఈ సందర్భంగా విప్ జిల్లాలో యూరియా పంపిణీ (సరఫరా) లో నిమగ్నమై రైతులకు క్షేత్రస్థాయిలో వేగంగా పారదర్శకంగా సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, లను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు,ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన పుర ప్రముఖులు, అధికారులు, విద్యార్థిని, విద్యార్థులతో ముచ్చటించారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, హార్టికల్చర్ అధికారి మరియన్న, మైనారిటీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాఘవరెడ్డి, మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వరరావు,అన్ని విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఇంక్రిమెంట్ సమస్యను పరిష్కరించాలి

## జిల్లా ట్రెజరరీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ దశరథంకు వినతి పత్రం అందజేసిన టీజీవో సంఘం



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ జిల్లా టీజీవో సంఘం ఆధ్వర్యంలో బుధవారం గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో కొందరు ఉద్యోగులకు ఇంక్రిమెంట్ విషయంలో తలెత్తిన సమస్యను పరిష్కరించాలని నిజామాబాద్ జిల్లా ట్రెజరరీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ దశరథంకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వ కార్యక్రవాలను విజయవంతం చేయడంలో టీజీవో సంఘం నిర్వహించే పాత్ర ముఖ్యమైనదన్నారు. డి.ఏ, పి.ఆర్.సి, పెన్షన్, హెల్త్ కార్డ్స్, ప్రమోషన్స్, బదిలీలు, వంటి ఉద్యోగుల అనేక అంశాలపై టీజీవో సంఘం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో సంఘం కార్యదర్శి సంగం అమృత్ కుమార్, అర్బన్ ప్రెసిడెంట్ డాక్టర్ దండు స్వామి, కోశాధికారి దేవిసింగ్, లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, చందర్, ప్రతిభ, గోపాల్, వెంకట రమణ, నరేశ్ కుమార్, దస్తప్ప, వెంకటేష్ గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జెఎన్‌టియూ హెచ్ లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు..

## జెండాను ఆవిష్కరించిన వైస్-ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా, జెఎన్‌టియుహెచ్ వైస్-ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి జెఎన్‌టియుహెచ్ పరిపాలనా భవనంలో జాతీయ జెండాను ఎగురవేశారు. దీనికి జెఎన్‌టియుహెచ్ రెక్టర్, డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, జెఎన్‌టియుహెచ్ రిజిస్ట్రార్, డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, యుసిఇఎస్‌టిహెచ్, యుసిఎంహెచ్ ప్రిన్సిపాల్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు. వైస్-ఛాన్సలర్ తన ప్రసంగంలో, పోలీసు చర్య ద్వారా అప్పటి హైదరాబాద్ రాష్ట్రాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడం దాని చారిత్రక ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వారి ధైర్యం, త్యాగాలను, మనకు గుర్తు చేస్తుందని ఆయన నొక్కి చెప్పారు. 'ప్రజా పాలన' అంటే విద్య, సమాన అవకాశాలు, గౌరవం ద్వారా పారదర్శకత, సమ్మిళితత్వం, సేవా ఆధారిత పరిపాలన అని ఆయన అన్నారు. ఒక ప్రముఖ సాంకేతిక విశ్వవిద్యాలయంగా జె ఎన్ టి యూ తన విద్యార్థులను పెంపొందించడానికి కట్టుబడి ఉందని, వారు మన దేశం యొక్క శ్రేయస్సుకు భవిష్యత్తులో దోహదపడతారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, భారతదేశం, వృద్ధికి సమిష్టిగా పనిచేయాలని విశ్వవిద్యాలయ సభ్యులను ఆయన అభ్యర్థించారు. జెండా ఆవిష్కరణ తర్వాత ఆయన విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, యూసీ ఎస్ టి హెచ్, యూసీఎం హెచ్, ప్రిన్సిపాళ్ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు...

# రుద్రూర్, బీర్కూర్లో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు..

## రోగులకు పండ్లు పంపిణీ చేసిన భాజపా శ్రేణులు...






**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**

భరతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధానిహోదామోదర్ దాస్ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో బీర్కూర్ బిజెపి మండల అధ్యక్షులు నాగేల్ల సాయికిరణ్, ప్రధాన కార్యదర్శి యోగేష్ ,మండల ఉపాధ్యక్షులు రాము, హనుమాన్లు, వడ్ల బసవరాజ్ ,బిజెపి సీనియర్ నాయకులు పోచి గోంద ,కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్, లింగాపురం రవి,బిజెపి నాయకులు పండరి ,నగేష్, ప్రవీణ్ , కార్యకర్తలు సందీప్, వెంకట్ ,శ్రావణ్, జగదీష్రుద్రూర్ మండలంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు. బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలో భాగంగా జాతీయ జెండా ఎగరవేసిన మండల అధ్యక్షుడుహాఆలపాటి హరికృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15 న వచ్చినప్పటికీ తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17 సర్దార్ వల్లభాయ్ పటేల్భా.ం తదేశంలోతెలంగాణను విలీనం చేసి స్వాతంత్రం తెచ్చారు...ఎంతోమంది మహనీయుల కలను సహకారం చేశారు, సర్దార్ వల్లభాయ్ పటేల్హానిజాం నిరంకుశ పరిపాలనకు ఎదురొడ్డి , రజాకార్ల ఆగడాలకు గండిపెట్టి తెలంగాణకు స్వాతంత్రం పూర్తి స్వేచ్ఛను అందించారు...ఈ సందర్భంగా ఆ మహనీయులనుస్మరించుకుంటూ పూర్తిగాస్వేచ్ఛస్వాతంత్రహక్కును పొందిన ఈరోజును తెలంగాణ విమోచన దినంగా కేంద్రప్రభుత్వం ప్రకటించింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్ ప్రధాన కార్యదర్శిలు వేముల గజేందర్ వడ్ల సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో జెండా వందన కార్యక్రమం.


**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రజాపాల దినోత్సవ సందర్భంగా తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి జెండా వందనం నిర్వహించారు .కార్యక్రమంలో ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ సోయం రఘు ,గిరధావర్లు ఏకవీర, జగదీష్ ,తాసిల్దార్ సిబ్బంది, జిపిఓలు ,రాజకీయ పార్టీల ప్రతినిధులు ,జర్నలిస్టులు పాల్గొన్నారు.



# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర జనసేన నాయకులు..

**టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి**



జనసేన పార్టీ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆఫీస్ వద్ద తెలంగాణ జనసేన ఇన్చార్జ్ నేమూరీ శంకర్ గౌడ్ , గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాధారం రాజలింగం , కూకట్ పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, వీర మహిళా నాయకురాలు కావ్య మండపాక, జాతీయ జెండా ను ఆవిష్కరించి మిఠాయిలు పంచుకొని జన శ్రేణుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలని జనసేన తరుపున ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గం ఇంచార్జ్ లు, గ్రేటర్ హైదరాబాద్ జనసేన నాయకులు , వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
18-09-2025


# అభివృద్ధి పథంలో ముందంజలో తెలంగాణ

- సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శం
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:– భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర భారతావనిలో అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక పాలనలో రాష్ట్రం విద్యుత్, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, ఉద్యోగ ఉపాధి కల్పన, అభివృద్ధి సంక్షేమంతో పాటు అన్ని రంగాలలో ఘణనీయమైన అభివృద్ధిని సాధిస్తూ, అనతి కాలంలోనే సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి ఆయన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా ఉన్నత అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గౌరవ వందన స్వీకరించి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం నిర్వహించిన సమావేశంలో వేణుగోపాల్ మాట్లాడుతూ, ముందుగా జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, యువతకు, మీడియా ప్రతినిధులకు అందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17న తెలంగాణ రాష్ట్రం సువిశాల భారతదేశంలో అంతర్భాగంగా మారిందని, రాచరిక పరిపాలన నుండి



ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిన రోజును రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అర్హులైన లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు అందించడంతో పాటు రేషన్ కార్డులతో 60 వేల 790 మందిని చేర్చి లబ్ది చేకూర్చడం జరుగుతుందన్నారు. పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమం కొరకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి పథకాలతో ప్రభుత్వం లక్షలాది రైతులకు లబ్ధి చేకూరుస్తుందని వివరించారు. ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, శరవేగంగా ఇంటి నిర్మాణ పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 974 అంగన్వాడీ కేంద్రాలతో గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలు, చిన్న పిల్లల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని వివరించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వంచే 300 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఆసుపత్రి నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 23 కోట్ల 75 లక్షల రూపాయలతో క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవన నిర్మాణం సైతం జరుగుతుందని, నర్సింగ్ కళాశాల ద్వారా వైద్య విద్య కోసం 40 కోట్ల రూపాయలతో భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయబడి, పనులు జరుగుతున్నాయని వివరించారు. జిల్లాలో 3 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో మందుల నిలువ గిడ్డంగి భవనం పూర్తి చేయడం జరిగిందని, హాజీపూర్ మండలం గుడిపేట నందు 216 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన పరిజ్ఞానంతో వైద్య కళాశాల నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మంత్రి, చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేకానంద, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ. ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమురయ్య, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడు బొజ్జు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అధికార యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు, శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లవేళలా సేవలు అందిస్తున్న పోలీసు శాఖ వారికి, అగ్నిమాపక శాఖ వారికి, జిల్లా సంబంధిత వార్తలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తున్న సమాచార శాఖ సిబ్బందికి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, జిల్లా అభివృద్ధిలో తమ వంతు భాగం పంచుకుంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ జిల్లా అభివృద్ధికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు

**పాల్గొన్న రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం




తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆదిబట్ల మున్సిపాలిటీ కేంద్రం లో జాతీయ జెండా ఎగరవేసిన బిజెపి అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా సెక్రెటరీ పొట్టి రాములు, కొత్త అశోక్ గౌడ్, నోముల దయానంద గౌడ్ ,తదనంతరం ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు.ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాని భారతదేశం లో విలీనం చేసి తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం కలిపిస్తే నేడు ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రపంచంలోఉన్నతమైన స్థానం లో పెట్టి ప్రజలకు సుస్థిరమైన పాలన అందిస్తున్నారని గుర్తు చేసుకున్నారు.మోడీ పుట్టినరోజు సందర్భంగా ఆదిభట్ల మున్సిపల్ లోని మంగళపల్లి గేటు వద్ద రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.దాదాపు 25 మంది రక్తదానం చేసి మరొక ప్రాణానికి దాతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటు కన్వీనర్ నారాయణ గౌడ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బొడ్డుపల్లి శ్రీదేవి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రవీందర్, 134 బూత్ అధ్యక్షులు వలకొండ రవీంద్ర, వైస్ ప్రెసిడెంట్ గణేష్, శేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథి గా మాధవరం కాంతారావు..**



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీనగర్ 115 డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మాధవరం కాంతారావు హాజరు అయ్యారు.ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సామాన్యులే సాయుధులై తిరుగబడ్డరోజు నిజాం పాలనను చరమగీతం పాడినరోజు, రజాకార్ల రక్కసిమూకలను అణిచివేసి తెలంగాణాను సాధించినరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గోపి,శేఖర్, సూరిబాబు, వెంకటరమణ, ప్రేమ్, లక్ష్మీ,రఘురామ్, గుప్తా,శ్రీను, పాల్గొన్నారు..

## ఇబ్రహీంపట్నంలో శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

**ఇబ్రహీంపట్నం విశ్వకర్మ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో**

టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం


రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 17: ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు హట్టహాసంగా విశ్వకర్మ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కసోజు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అందోజు శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి మదుపోజు మహేష్ చారి, సుధాకర్ చారి, కోశాధికారి సల్వోజు నాగరాజు చారి, కోశాధికారి తుంకోజు బాల బ్రహ్మచారి, అలాగే జిల్లా అధ్యక్షులు శేఖరా చారి, మండల అధ్యక్షులు కాసోజు వీరాచారి, మాజీ అధ్యక్షులు కాసోజు కోటచారి,



వెంకట్ చారి, గన్నోజు శ్రీనివాస, కాసోజు యాదగిరి చారి, సలహాదారులు సంఘ సభ్యులు అందరూ కలిసి ఘన ఘనంగా నిర్వహించడం జరిగింది.

## అత్యంత వైభవంగా శ్రీవిశ్వకర్మ జయంతి ఉత్సవాలు

**ముఖ్య అతిధిగా టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

శ్రీవిశ్వకర్మ భగవానుని జయంతి ఉత్సవాలు బుధవారం కెపిహెచ్ బి కాలనీ రమ్య గ్రౌండ్ దగ్గరలోని వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు, మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయ పండితులు ఆయనచే భగవాన్ విశ్వకర్మకు కాశీ విశ్వనాధునికి పూజలు నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమానికి నగరవ్యాప్తంగా ఉన్న విశ్వకర్మ సామాజిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు పాండురంగ చారి, శ్యాంసుందర్, ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ,ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫణీంద్ర, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, కేపీ హెచ్ బి జీ వి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, శివ చౌదరి, వీరబాబు తదితరులు పాల్గొన్నారున్నారు..

## జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం



జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే,రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి, నేతృత్వంలో రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు సమైక్యతా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## సోచ్ సంస్థకి షైన్ స్కూల్ విద్యార్థుల ఆర్థిక సాయం..

**రూ .25,000 అందించిన షైన్ స్కూల్ కరస్పాండెంట్ అన్సర్ పాషా**



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

షైన్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు సిబ్బంది వాళ్ళ విశాల హృదయాన్ని చాటుకున్నారు.సోచ్ అనే సంస్థ కేవలం అంధుల కోసం స్థాపించింది. ఈ నెల 4వ తారీకు నాడు ఆ సంస్థ వారు షైన్ స్కూల్లో ఒక ఇన్స్పిరేషనల్ కార్యక్రమాన్ని నిర్వహించారు... వారికి షైన్ స్కూల్ విద్యార్థులు వారి సహాయర్థం రూ.25,000లు అందించారు... ఈ సందర్భంగా షైన్ స్కూల్ కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ తమ విద్యార్థులు ఈ కార్యక్రమం లో చాలా ఉత్సాహం గా పాల్గొన్నారని, అందుకు సహకరించిన తల్లిదండ్రుల కు ధన్యవాదములు తెలిపారు..ఈ కార్యక్రమం లో ఆకరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ ఎ. శ్వేత, అడ్మినిస్ట్రేషన్ పి. నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

## నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా వంగూరి అంజి యాదవ్ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త – నాగారం

నాగారం మండల్ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా వంగూరి అంజి యాదవ్, ఉపాధ్యక్షుడిగా నీరుడు జోసెఫ్,ప్రధాన కార్యదర్శిగా పొర్ల మహేందర్ యాదవ్ ,కోశాధికారిగా యలమకంటి నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రమేష్, లక్ష్మణ్, నర్సయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల కేంద్రంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని తాహాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మద్దెల రమాదేవి,మండల పరిషత్ కార్యాలయంలో సూపర్నెంట్ మిట్టపల్లి రవికుమార్,స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పొదిలి వెంకన్న, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో పసునూరి వినయ్ కుమార్, స్త్రీ శక్తి భవన్లో ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు,ప్రభుత్వ వైద్యశాలలో వైద్య అధికారిని వేముల స్రవంతి,ఇరిగేషన్ కార్యాలయంలో డీఈఈ తమ్మారపు వెంకటేశ్వర్లు,ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముట్టడి

**మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి**

టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర నాయకులు నర్సిరెడ్డి మాట్లాడుతూ అప్పులు చేసి కార్మికులు విద్యార్థులకు వంట వండి పెడుతుంటే, ప్రభుత్వం మాత్రం ఏడాది నుండి బిల్లులు చెల్లించకపోవడం సిగ్గుచేటు. కార్మికుల జీతాలను ప్రస్తుత 2 వేల నుండి కనీసం 10 వేల రూపాయలకు పెంచాలి. మెనూ ప్రకారం గుడ్డు ఒక్కటికి రూ.7లు ఇవ్వాలి. అంబలి ఖర్చు 25 పైసలు అని చెబుతూ కేవలం 1 రూపాయి ఇస్తామని ప్రభుత్వం చెప్పడం అన్యాయం. ఐడీ కార్డు, డ్రెస్ కోడ్ ఖర్చులు భరించేందుకు మహిళలకు రుణాలుగా లోన్ ఇవ్వాలి”లి అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ ముట్టడిలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న, కందుకూరు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్, జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం అధ్యక్షులు అలివేలు, ఉపాధ్యక్షులు డబ్బికార్ గణేష్, సహాయ కార్యదర్శి మంజుల, నాయకులు అమృత, ప్రభావతి, మంగమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

TIMES OF VARTHA (18-09-2025)_times of varha main (13-2).qxd 9/18/2025 6:36 AM Page 11



# నేటి ఆధునిక రాజకీయాలలో మార్పు రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది

- స్వతంత్ర సమరయోధులు రావి నారాయణ రెడ్డి భావితరాలకు స్ఫూర్తిదాయకం కావాలి
- నాటి నాయకులు తమ వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెడితే
- తెలంగాణను పాలించిన బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ భూములను భక్షించి నిధుల లేని రాష్ట్రంగా మిగిల్చారు.లి
- రావి నారాయణ రెడ్డి సాయుధ పోరాట చరిత్ర భావితరాలకు మార్గదర్శకత్వం కావాలి
- బొల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధునికరణకు 15 లక్షల నిధులను ప్రకటించిన ఎంపీ





**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రాంత స్వాతంత్ర సమరయోధుడు, సాయుధ పోరాట వీరుడు, నిస్వార్థ హరిజన విద్యాలయాల స్థాపకుడు రవి నారాయణరెడ్డి రాజకీయ దక్షితను మార్గదర్శకత్వంగా చేసుకొని నేటి రాజకీయ నాయకులలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం గొల్లపల్లి గ్రామంలో రావి నారాయణరెడ్డి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆయన కావ్య విగ్రహానికి ఆవిష్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ నేటి రాజకీయాలలో, రాజకీయ నాయకులలో రావి నారాయణరెడ్డి లాంటి మహోన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో ప్రజా సేవ చేసేందుకు తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎంపీ చావాలి కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ దిశగా ప్రతి నాయకుడు తన వంతు ప్రయత్నాలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వివరించారు. అదేదో తానుండే ప్రారంభిస్తానని చామల్ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. సాయిగా పోరాటాల నాటి నుండి పోరాటాల, ఉద్యమాల గడ్డ నల్లగొండది. ఈ గడ్డపై రవి నారాయణ రెడ్డి, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల రామచంద్రారెడ్డి, బిఎన్ రెడ్డి, లాంటి మహోన్నతులు జన్మించిన గడ్డ నల్లగొండ గడ్డ అని ఆయన తెలిపారు. ఇతరేతర ప్రాంతాలలో కలిగి ఉన్న రాజకీయాలు కలుషితంగా ఉన్నప్పటికీ, ఉద్యమాలకు పుట్టనిల్లు అయినా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఒక నిబద్ధత ఉంటుందని ఆయన అన్నారు. సిపిఐ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి స్వగ్రామంలో నిర్మించ తలపెట్టిన అభివృద్ధి పనుల కోసం నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి తన వంతు కృషి చేసి మంజూరు జయించాలని కుమార్ రెడ్డి వివరించారు. తన ఎంపీ ల్యాండ్ నిధులు పరిమితంగా ఉంటాయని, మల్లె పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన పునరుద్ధరణ కోసం తనవంతుగా 15 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నానని ఆయన ప్రకటించారు. మిగతా నిధులను ఎమ్మెల్యే నిధులతో పాటు ఇతర ఇతర అభివృద్ధి పనుల నుండి కేటాయించి సత్వరమే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం చేపట్టాలని వారి బట్టి సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ కోరారు. భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. సాయుధ పోరాట యోధుడు, స్వతంత్ర సమరయోధుడు, రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో నేటి సమాజం ముందుకు పోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు సహజంగా గొప్ప నాయకుల విగ్రహాలను ఆవిష్కరించదని, కేవలం చూప నిర్మాణాలను చేపడుతుందని ఆయన్నారు. కానీ రావినారాయణ రెడ్డి ఇలాంటి మహోన్నత వ్యక్తుల స్వరూపాన్ని, ప్రతిబింప చేసేందుకు విగ్రహాలను ఆవిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సింహం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. రావి నారాయణరెడ్డి విగ్రహం అద్భుతంగా తీర్చిదిద్దబడిందని, అచ్చంగా ఆయన సజీవంగా ఉన్నట్టే ప్రతిబింబిస్తుందని ఎమ్మెల్యే అభిమానించారు. రాజకీయాలకతీతంగా చారిత్రాత్మక బల్లేపల్లి గ్రామ ప్రజలు స్వర్గీయ రావినారాయణ రెడ్డి విగ్రహాన్ని అద్భుతంగా ఆవిష్కరింపజేయడం జరిగిందని ఆయన కొనియాడారు. రవి నాయక్ రెడ్డి భారత పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన తెలంగాణ ముద్దుబిడ్డ సాయుధ పోరాట యోధులని కుంభం అనిల్ కుమార్ రెడ్డి అభివందించారు. ఆయనకు వంశపారంపర్యంగా సంతరించిన భూములను పేద ప్రజలకు పంచిన మహానుభావుడని, నిస్వార్థ వ్యక్తి అని, హరిజన సేవా సంఘం కార్యదర్శిగా పనిచేసే హరిజన విద్యాలయాలను స్థాపించిన మహోన్నత వ్యక్తి అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కొనియాడారు. ఇటువంటి తెలంగాణ చెందిన మహోన్నత నాయకుడి విగ్రహా న్ని భువనగిరి నడిబడ్డులో ఆవిష్కరిస్థాయి, అదేవిధంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై రావి నారా యణరెడ్డి కాశ విగ్రహానికి ఆవిష్కరించేందుకు తాను ముఖ్య మంత్రితో సంప్రదిస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమం తరావు మాట్లాడుతూ కీర్తిశేషులు రావి నారాయణరెడ్డి చరిత్ర ను తాము చదువటమే ఆయన చేసిన పోరాటాలను తాము ఆస్వాదించినామిని వివరించారు. రవి నారాయణరెడ్డి విశిష్ట, నిరాడంబర జీవిత చరిత్రను కలెక్టర్ సవివరంగా వివరించి ప్రసంగించారు. ఈ సమావేశానికి శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కనుకుంట్ల రేఖ బాబురావు, యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, నాతోపాటు రవి నారాయణ రెడ్డి సేవా సంస్థ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రవి సుఖేష్ రెడ్డి, కోశాధికారి తిరుమణి దాసు వెంకటేశ్వర్లు లతో పాటు, హూ ఇస్ ద ప్రాంతాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# తెలంగాణ ప్రజలను చంపితే పండగ అవుతుందా...?

**-సి.పి.ఐ.(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి**



**టైమ్స్ఆఫ్ వార్త- వరంగల్**

1946 నుండీ 1951 వరకు జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా 3000 గ్రామాలలో ప్రజలు స్వయం పరిపాలన సాగించు కుంటూ, దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారిలకు సంబంధించిన పది లక్షల ఎకరాల భూములు స్వాధీనం చేసుకొని సాగు చేసుకుంటుంటే యూనియన్ సైన్యం వచ్చి 3000 మంది కమ్యూనిస్టు ప్రజా పోరాట యోధులను హత్యలు చేసి, వేలాది మందిని చిత్రహింసలకు గురిచేసిన 1948 సెప్టెంబర్ 17 తెలంగాణకు విమోచనం ఎలా అవుతుందని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రశ్నించారు. గుత్త పెట్టబడిదారులకు దోచిపెడుతూ పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలకు కారణం అవుతున్నారనే విషయాలను ప్రజల అర్థం చేసుకోవాలి. తమపై సాగుతున్న దోపిడీని గుర్తించకుండా మతం ముసుగులో మారణ హోమాన్ని సాగిస్తున్న దుష్టశక్తుల కుట్రలను, పాలకవర్గ పార్టీల అవకాశవాద రాజకీయాలను ఎదిరించి నిజమైన ప్రజాస్వామ్య రక్షణకొరకు ముందుకొచ్చిన వారే దేశభక్తులని తెలిపారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి రకరకాల పేర్లతో ప్రజలను మభ్యపెట్టడాన్ని గమనించి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలలో ప్రజలంతా క్రియాశీలక భాగస్వాములు కావాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ పిలుపునిస్తుంది. తెలంగాణ చరిత్రలో 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు జరిగిన విద్రోహ చర్యగా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవడానికి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ (ఎంల్) మాస్ లైన్ పిలుపునిస్తుందని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు క్రీడల దుస్తులు బహూకరణ

**రాయపర్తి,సెప్టెంబర్17,టైమ్స్ఆఫ్ వార్త:**




వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని జడ్పీహెచ్ఎస్ పెరికేడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో దాతలు స్పోర్ట్స్ డ్రెస్సులను బహూకరించారు. బుధవారం వరంగల్ ఉర్సుగుట్టకు చెందిన మురళీకృష్ణ సుమారు రూ.5వేల రూపాయల విలువచేసే స్పోర్ట్స్ డ్రెస్సులను పాఠశాల విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణిస్తూనే క్రీడల్లో ప్రతిభ కనబరచాలని విద్యార్థులను కోరారు. విద్యార్థుల క్రీడలకు ఎంతగానో ఉపయోగపడే స్పోర్ట్స్ దుస్తులను అందజేసిన దాతకు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు దాతల సహకారం అవసరమని వారి అభ్యున్నతికి తోడ్పడాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు

**సెప్టెంబర్ 17 ప్రజాస్వామిక యుగానికి నాంది పలికిన దినోత్సవం..**


**ప్రభుత్వ పథకాలను ప్రతి పౌరుడికి చేరేలా కృషి చేయడం నా ప్రధాన లక్ష్యం**

**ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు..**



**వర్ధన్నపేట,సెప్టెంబర్17,టైమ్స్ఆఫ్ వార్త:**

ఎందరో మహనీయుల త్యాగఫలం రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ సెప్టెంబర్ 17 శుభదినం రోజున జరుపుకుంటున్న ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వర్ధన్నపేట పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ముందుగా మహిళలు కోలాటాలు, నృత్యాల నడుమ ఎమ్మెల్యే నాగరాజు కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ....నా తెలంగాణ-కోటి రతనాల వీణ 1948 సెప్టెంబర్ 17న రాచరిక పాలన ముగిసి, తెలంగాణలో ప్రజాస్వామిక యుగానికి నాంది పలికిన ఆ మహత్తర దినోత్సవాన్ని స్మరించుకుంటూ ప్రజలే పాలకులు అన్న నమ్మకాన్ని నాటిన ఈ చారిత్రక రోజున తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు దేవస్థానం ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ అధ్యక్షుడు భాను, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్లా యాకాంతం, వర్ధన్నపేట తహసీల్దార్ విజయ సాగర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, ఐనవోలు ఆలయ డైరెక్టర్ గుంటి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కట్రీయాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుక

**వర్ధన్నపేట,సెప్టెంబర్17,టైమ్స్ఆఫ్ వార్త:**



తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకొని బుధవారం కట్ర్యాల గ్రామంలో తెలంగాణ విమోచన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా చెంగల రాజు హాజరై, జెండా ఆవిష్కరించి, మాట్లాడుతూ... తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గత 77 సంవత్సరాలుగా జాతీయవాద సంస్థలైన అఖిల భారత విద్యార్థి పరిషత్, భారతీయ జనతా పార్టీ, బజరంగ్ దళ్, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న పురస్కరించుకొని జాతీయ జెండా ఎగరవేయడం జరుగుతుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో భారత సైన్యం ఆపరేషన్ పోలో నిర్వహించి, తెలంగాణ ప్రాంతాన్ని నిజాం, రజాకారుల నుంచి విముక్తి కల్పించి భారత యూనియన్ లో విలీనం చేయడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణ విమోచనదినం ను అధికారికంగా జరపకపోవడం లో ఉన్న మతలబు ఏంటి...? కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఒక మతానికి కొమ్ముకాస్తూ మెజారిటీ ప్రజల యొక్క మనోభావాలను దెబ్బతీస్తున్నాయనీ అనడానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా అధికారం లో ఉన్న ప్రభుత్వాలు తప్పనిసరిగా తెలంగాణ విమోచన ఉత్సవాలని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ ప్రభుత్వాలు కూడా ఈ విమోచన చరిత్రను వక్రీకరించి, నిజమైన చరిత్రను దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. కమ్యూనిస్టులు దీన్ని విద్రోహ దినంగా మిగతా, రాజకీయ పార్టీలు సుపరిపాలన దినోత్సవం గా, విలీన దినోత్సవంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు చేస్తే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదని, తెలంగాణ ప్రజల పోరాటంతోనే ప్రాణ త్యాగాలతోనే తెలంగాణ ప్రాంతానికి విమోచనం లభించింది కాబట్టి ఇది ముమ్మాటికి తెలంగాణ విమోచన దినమే అవుతుంది తప్ప ఇంకా ఏ ఇతర దినోత్సవము కాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేమ్ సంఘ స్వయంసేవకులు, చెంగల చిరంజీవి, శెట్టిరాజు, గోరుకంటి ప్రశాంత్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు శ్రీకాంత్, వినయ్, ప్రశాంత్, మనోజ్, రాఘవ, భారతీయ జనతా పార్టీ నాయకులు, జడ సతీష్, ఇటికాల ప్రశాంత్, కాసు సాంబరాజు, వడ్డే దేవేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవ జెండా ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న కాసుల బాలరాజు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

హైదరాబాద్ లో నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు నిర్వహించిన ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా జెండా పతాక ఆవిష్కరణ కార్యక్రమములో పాల్గొన్న తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు, తదితరులున్నారు.




# అంకం ధనలక్ష్మి సేవలు ఆదర్శం మరువలేనివి

**వర్ధన్నపేట,సెప్టెంబర్17,టైమ్స్ఆఫ్ వార్త:**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పంచాయతీ అధికారిగా పనిచేసి డివిజనల్ పంచాయతీ అధికారిగా పదోన్నతి పై జగిత్యాల జిల్లా కోరుట్ల కు వెళుతున్న అంకం ధనలక్ష్మికి బుధవారం జిల్లా పంచాయతీ కార్యాలయం, వర్ధన్నపేట మండల కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఎంపీడీవో వెంకటరమణ, ఆయా మండలాల ఎంపీ ఓలు, గ్రామాల కార్యదర్శులు ధనలక్ష్మి నీ శాలువాల తో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... గత కొన్ని సంవత్సరాలుగా వర్ధన్నపేట మండలంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మెరుగైన సేవలు అందించారని తెలిపారు. ప్రజలకు మంచి పాలన అందే విధంగా చేసిన ధనలక్ష్మి సేవలు తోటి ఉద్యోగులకు ఆదర్శం, మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు



**వర్ధన్నపేట,సెప్టెంబర్17,టైమ్స్ఆఫ్ వార్త:**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద బిజెపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు లు కొండేటి సత్యం ఆధ్వర్యంలో ఇల్లంద, కట్ర్యాల గ్రామాలలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలోని పేషెంట్స్ కి పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇల్లంద గ్రామంలో ఎంపీటీసీ ఎన్నికల మండల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మండల ఎన్నికల కోకన్వీనర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ మైస రాము, పట్టణ మాజీ అధ్యక్షులు పెద్దూరు రాజు, సీనియర్ నాయకులు నాంపల్లి యాకయ్య, బోయినపల్లి దేవేందర్ రావు, నాలగోని నర్సింగరావు, తాళ్లపల్లి కృష్ణమూర్తి, అయిత రవి, గుడ్ల సుభాష్ కిసాన్ మోర్చా తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066